నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

Tuesday 23-04-2024 Pages :12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 19 Rs 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్


# Audacions Trends in Education Business

## No Quality Except the Roar




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888








The future of students in stake with the routine type of education

No control of the government over fees

Students suffer a lack of encouragement for creative education

Unable to compete in the International market

Unskilled education becomes a bane to students

What is the use even lakhs of rupees paid

The attitude of parents is also one of the causes

Erroneous business trends of private education institutions.

2

Scan QR to hear and read this news in our Netidhatri

# Audacions Trends in Education Business

## No Quality Except the Roar



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERBAD,NETIDHATRI :

The sayings like 'Education is sacred one and it shall not be seen as businesses' is now become outdated and new business trends entered in Indian Education system. Today those who remain supporters of private education are in strong opinion that without looking it as business how cans it possible for development of private schools? Today parents are in strong opinion to provide quality education to their children. The parents of previous generations had shown earnest towards quality education from available sources. Unfortunately in those education facilities were not developed as of today. In those days there were no private schools. Present day education trends totally changed. Private Schools are grown like mushrooms all over the country including Telangana. Why present day parents are showing very much interest on Private education is the primary question arises in our mind. The failure of Government education only is the main cause for this is the best available answer. The Government educational institutions failed to provide quality education that needed for present day. This caused for the entry of private schools in education sector with a slogan of 'quality education'. At the beginning it was okay but in the course of time the raising competition among private schools had led to unhealthy trends to attract children and finally in the name of quality education these schools had started exploiting the parents.

Some experts express their opinion that education and medical sectors shall be under the Government. It remain true only for saying! Today we are looking how the nature of government hospitals in providing medical treatment for common people. At the same time most of the public sector companies facing severe losses and turned into burden for the Government. Likewise the education sector also has not giving good results. The intelligent students are not getting education what they needed in government schools. Today there is great need of education standards equivalent to International growing needs that makes the children to compete in the International market. Lack of such standards in government schools the parents compelled to join their children in private schools. The Private schools entry in to the education sector started in the decade of 1980s and gradually it spread its canopy all over. At present there is a demand to recognise the private schools as micro, small and medium institutions. This trend may leave you in astonishment but it is the fact that shall be accepted.

## Corporatization of education

The government medical facilities those functioned till past decades lost their glamour with their indifferent attitude towards the patients belong to poor and middle class patients. In this juncture corporate private hospitals gradually came into existence in the name of providing five stare medical facilities. Likewise the education sector also gradually subjected to transform into corporatization and now reached to a stage of demanding lakhs of rupees as fees. It is fact that Central and State Governments spending crores of rupees for the growth of education. Then why it has been constantly failing to give proper education? The only reason for this is, most of the appointed 'qualified' teachers have only the required 'qualification' but not has either required knowledge or skills which are essential for their profession. Most of such teachers even show no interest to improve their quality and updating knowledge as per day to day needs. Now it is the right time to think everybody how the private institutions are able to get good ranks even with 'unqualified' teachers?

### Standard education transformed into business

In olden day's education used to taught in 'gurukulams'. There was no discrimination in giving education. The students belong to all communities like royal families, business communities, farming communities or from any other section got equal education and equally treated by those 'teachers'. That was the system prevailed in those days. Gradually owing to foreign invasions and their culture incorporated in our system. This trend continued till the advent of Britishers. In this course of time 'gurukulams' gradually disappeared and Sanskrit language also lost its prominence. In the place of gurukulams, government schools came into existence. During British era, English language received in very much interest by the people in the hope of getting Government Employment. Really speaking for getting jobs English became essential. The Schools also began to teach the western educations and transformed into factories of producing job seekers. Here there was no place for creative education. Gradually the number of graduates disproportionately increased that led to unemployment. Those who completed their education which is not at all useful for their self-sustenance caused to disturbances in the society. The educated youth fell in deep depression and began to attract towards the political parties those formed in the name of 'ideology'. Likewise the teachers also began to indulge in politics in the name of unions and continue to neglect their professional responsibility. In course of time in the name of 'student politics', education system transformed into a platform for various political struggles. This led to ideological rivalry in between students and caused instability in education system. All these changes naturally had negative effect on intelligent students as well as dedicated teachers. Finally students began to neglect their studies with inclination towards ideology. Educational institutions in course of time transformed into platforms for political rivalries in the name of ideology. All these circumstances led to the entry of private institutions.

### Irregularities in private education

At early stage private institutions functioned in proper way, time to time comparing with education in government institutions. Unfortunately in the course of time number of Private education institutions came into limelight that led to raise competition among them. With this some institutions began to hide the actual progress of student by giving him good ranks in order to keep the students with them. Like that parents became unaware about their actual progress of their children. Later Junior colleges came and hunt began to identify the bright students and continue to lure their parents with fee concessions. This led to unhealthy competition and they resort to appoint agents to collect the information of rankers in SSC. While giving concessions to rankers, the institutions began to collect higher fees from the parents of those average students. Attracting the new parents showing such rank students trend began in later period. At the same time the trends in schools had been changed. Concept Schools with Techno, IIT and IAS coaching, international, central syllabus came into existence like mushrooms. Along with them engineering college numbers also raised that made the hunting for rank students to continue.

Like that private managements gradually raised to the level of dominating the education system, then began their efforts to have hold in the government. For this purpose private managements became successful in managing the political parties and higher officials and got sufficient hold in the government. Now they also succeeded in media management by giving advertisements in higher amounts.

Loss of quality

After the fall of government education with the advent of student politics, private institutions began their own style of education. For this purpose they divided the students in A, B and C grades and continue to provide education as per these grades. The main aim is, if A grade students get good ranks, then it will become possible for them to campaign in the form of advertisement showing such rankers. This system is still has been continuing in high school and college levels. The main fault in this system is the students' even with good ranks won't have creative knowledge. This causing bad effect on their career when they are unable to answer the questions of companies those are in nature of creativity and understanding the subject in which they seek jobs. With this reason number of rank students adjusted themselves with lower cadre jobs than their education qualification. The B and C grade students who came out with some ranks also unable to get suitable jobs for their qualification and remain to set in other jobs which are irrelevant to them.

### Private institutions fee reached to lakhs

As per the government rules, the children those completed five years allowed to join in primary school. At present, number of private institutions started pre-school institutions like kindergarden schools, play schools etc, and collecting lakhs of rupees as fee from the parents. One parent posted in social media saying that he has to pay Rs.4lakh for his son to join in play-school. For this condition the fingers also shown towards the parents. Their eagerness to joint their students in quality schools is only the cause for this situation. Some schools provide Air-conditioned class rooms but nobody knows how their standards remain?

The craze for government jobs is now becomes history. Everybody is being concentrated on the jobs related to IT, Space, Chips, Semiconductor fields. These are all the field requires creative knowledge. Then the present routine education not at all supports the students to enter into creative fields. So government shall have an eye on the system of education under private managements. Especially if government concentrate in giving creative education through its schools, then only the entire system transforms into equal standards to international level. Students may have political knowledge but not struggles in the name of ideological politics.




Scan QR to hear and read this news in our Netidhatri

సిధ్ధార్యయుత వార్త నిజరూపం

# నేటిధాత్రి®

TELUGU DAILY

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



మంగళవారం 23-04-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 21 రూ॥ 6.00





# అధికార కండువాలే మాకు ముఖ్యం!

## పార్టీల వైఖరితో ఇరుకున పడుతున్న కార్యకర్తలు

కార్యకర్తను బలి చేస్తాం... మళ్లీ కొత్త కండువాలు కప్పి మా జెండాలు మోపిస్తాం ...అధికారంలో మాత్రం మేమే ఉంటాం..

## అధికారం కోసం వంద రోజులు ఆగక పోతిరి.!.. కార్యకర్తలను బలి చేసి కండువా కప్పు కుంటిరి.!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


- నిజమైన కార్యకర్తలకు తప్పని ఇబ్బందులు
- అధిష్టానాల అధికార రాజకీయాల్లో బలిపశువులవుతున్న వైనం
- ఆత్మగౌరవం దెబ్బతిని, ఆత్మవిశ్వాసం కోల్పోతున్న కార్యకర్తలు
- ప్రజాస్వామ్యంలో కొత్త పరిణామంతో సరికొత్త ఇబ్బందులు
- దిశారహిత రాజకీయాలవైపు ప్రజాస్వామ్యం
- 'లౌక్యం' దిశగా కార్యకర్తలు మళ్లాల్సిన పరిస్థితి

హైదరాబాద్,నేటిధాత్రి:

ప్రజాస్వామ్యమంటేనే ప్రజల భాగస్వామ్యానికి పెద్దపీట వేసే వ్యవస్థ. కానీ దేశ, రాష్ట్ర రాజకీయాల ను పరిశీలిస్తే ప్రజాస్వామ్య నిర్వచనవే మారిపోతోంది. అధికార పరమావధి, కెరీర్‌కు ప్రాధాన్య మిచ్చే రాజకీయాల్లో, నిబద్ధంగా పార్టీని అంటిపెట్టుకొని పనిచేస్తున్న కార్యకర్తలు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి అయోమయానికి గురవుతున్నారు. ఉన్న సారాయే సీసాలు మారుతోంది తప్ప, కొత్త నీరు రావడం కష్టమవుతోంది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి కార్యకర్తల సమస్యలపై ఈ కథనం.

**సైద్ధాంతిక ప్రాతిపదికన రాజకీయాలు నెరపడం అనేది కాలగతిలో చరిత్రపుటల్లో కలిసి పోయి, కేవలం రాజకీయాలను తమ కెరీర్ అభివృద్ధికి ఒక సాధనంగా చూసే రోజులు వచ్చేశాయి.**

ప్రజాస్వామ్యంలో ఈ మార్పు ఆరోగ్యకరమా లేక అనారోగ్య ధోరణా అన్న మాట అట్లా ఉంచితే, గెలుపే లక్ష్యంగా ముందుకెళుతున్న రాజకీయ పార్టీలు ఏ అభ్యర్థివల్ల తమకు విజయావకాశాలుంటాయన్న బేరీజుతో పావులు కదుపుతుండటం ఈ వర్త మాన పరిణామానికి ప్రధాన కారణమన్నది మాత్రం అక్షరసత్యం. ఈ రాజకీయ భేతాళ పంచవిం శతిలో కొన్ని నష్టాలు, కొన్ని లాభాలు రెండూ ఉన్నాయి. దేని పాలు అధికమనేది ఎప్పటి కప్పుడు పరిస్థితులను బట్టి మారుతుంటుంది. అయితే వాటిల్లుతున్న నష్టం ఆయా పార్టీల కార్యకర్తలకు మాత్రమేనన్నది సుస్పష్టం! ప్రస్తుత రాజకీయ పరిణామల్లో బి.ఆర్.ఎస్, భాజపా, కాంగ్రెస్ లేదా మరే ఇతర పార్టీలైనా గతంలో తాము అనుసరించిన వ్యూహాల్లో సమూల మార్పులు తీసుకొచ్చాయి. ఈ మార్పుల ప్రతికూల ప్రభావం మొద ట్నుంచీ పార్టీని నమ్ముకొని, జెండాలు మోసి పాటుపడిన కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులపై ప్రధానంగా పడుతోంది. ఈ మార్పు వల్ల సైద్ధాంతికత కనుమరుగైపోయి, సం క్షేమం పేరుతో విచ్చలవిడిగా తాయిలాలు పంచడం, బుజ్జగింపు అనే రాజకీయ ధోరణులు మొదలయ్యాయి. ఇది క్రమంగా గెలుపు గుర్రాలు లేదా బలమైన నాయకులను ఆక ర్షించే దశకు తీసుకెళ్లడం, రాజకీయాలను ఒక కెరీర్‌గా మలచుకోవడానికి దారితీసింది. ఫలితంగా సిద్ధాంతం స్థానాన్ని, సంక్షేమం పేరుతో విచ్చలవిడి 'ఉచితాలు' ఆక్రమించేశా యి. సమాజంలో బలీయమైన ఓటుహక్కు ఉన్న వర్గాలకు పరిమితికి మించిన'ఉచితా'లను ప్రకటించడమే కాదు, ఆయా వర్గాలకు చెందిన నాయకులకు పార్టీలు ప్రాధాన్యత నివ్వడం, దీనివల్ల కలిగిన తాజా పరిణామం.

**ఈ విపరిణామాల్లో ప్రధానంగా చెప్పుకోవలసింది ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తల ఎదుర్కొంటున్న దుస్థితి గురించి! సుదీర్ఘకాలంగా పార్టీని నమ్ము కొని, జెండాను మోసి, అనుకూల ప్రచారం చేసిన కార్యకర్త లు, ద్వితీయ శ్రేణి నాయకులు ఆయా పార్టీల అధిష్టానాలు తాత్కాలిక రాజకీయ ప్రయోజనా లకోసం తీసుకునే నిర్ణయాలవల్ల క్షేత్ర స్థాయి లో విపరీతమైన ఇబ్బందులను ఎదుర్కొం టున్నారు.**

ఎన్నికల సీజన్ దగ్గరపడే కొద్దీ బలమైన నాయకుల ఎంపిక అనేది 'ఐ.పి.ఎల్ వేలం' మాదిరిగా మారిపోయింది. తమ పార్టీలో టిక్కెట్ దొరకని నాయకులు వేరే పార్టీలవైపు చూడటం, తమ పార్టీలో సరైన నాయకులు లేరని భావించిన పార్టీలు ఇతర పార్టీలనుంచి గట్టి నాయకులను ఆకర్షించడానికి ప్రయత్నించడం సర్వసాధారణం కావడం, దిశా రహిత రాజకీయాలకు దారితీసింది. ఫలితంగా ఏనాయకుడు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని పరిస్థితి! క్షేత్రస్థాయి కార్యకర్తలు తాము ఒకప్పుడు వ్యతిరేకంగా ప్రచారం చేసిన నాయకులకు అనుకూలంగా ఓట్లడుగుతూ ని యోజవర్గాల్లో తిరగాల్సిన పరిస్థితికి ఈ పరిణామాలు దారితీస్తున్నాయి. ఉదాహరణకు గత ఎన్నికల్లో భారాసా తరపున పోటీచేసిన అభ్యర్థి ఇప్పుడు టిక్కెట్ దొరక్క లేదా మరే ఇతర కారణంవల్లనో కాంగ్రెస్‌లోనే భాజపాలోనే చేరి ఎన్నికల బరిలో దిగితే, గత ఎన్నికల్లో సదరు నాయకుడికి అనుకూలంగా ప్రచారం చేసిన కార్యకర్తలు ఇప్పుడు ఆయనకు వ్యతిరేకంగా ప్రజల్లోకి వెళ్లి ఏవిధంగా ప్రచారం చేయగలుగుతారు? 'అధిష్టాలనాల రాజకీయ వైకుంటపాళి'లో ఈవిధమైన సంకట పరిస్థితిని కార్యకర్తల నెత్తిమీదికి తెచ్చిపెట్టే వైఖరి విచిత్రమే!

**తెలంగాణలో తామే ప్రత్యేక రాష్ట్రం తెచ్చామని భారాసా చెబుతుంది లేదు తామే తెలంగాణ ఇచ్చామని కాంగ్రెస్ వాదిస్తుంది.**

మా సహాయం లేకుండా ప్రత్యేక రాష్ట్రం సాధ్యమయ్యేదా అని భాజపా అంటుంది! ఇక్కడ ముగ్గురి వాదనా కరక్టేననుకుందాం. ప్రస్తుతం ఈ మూడు పార్టీల మధ్య నాయకులు మార్పిడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాజకీయాలను కెరీర్‌గా భావించే నాయకులు, అధికారమే పరమావధిగా రాజకీయాలు నడిపే పార్టీల వల్ల ఈ పరిస్థితి దాపురించింది. అయితే ఈ 'మార్పిడు'ల వల్ల ఈ పార్టీలకు చెందిన క్షేత్రస్థాయి కార్యకర్తల్లో అయోమయం నెలకొంటున్నది. ఎప్పుడు ఎవరికి అనుకూలంగా ప్రచారం చేయాలో తెలియని దుస్థితి! ఒకప్పుడు తాము తీవ్రంగా వ్యతిరేకించిన నాయకుడే ఇప్పుడు తమ నెత్తినెక్కి కూర్చుంటే, కక్కలేక మింగలేక స్తబ్దంగా ఉండలేక కార్యకర్తలు తీవ్ర మనోవ్యధకు లోనవుతున్నారు. ఈవిధంగా తాము ఒకప్పుడు వ్యతిరేకించిన వారికి ఇప్పుడు అనుకూలంగా, ఒకప్పుడు అనుకూలంగా వ్యవహరించినవారికి ఇప్పుడు వ్యతిరే కంగా ప్రచారం చేయాల్సి రావడం కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీ స్తున్నది. మానవ శరీరానికి 'అస్తిపంజరం', భవనానికి 'స్టీలు' ఎంతటి దృఢత్వాన్ని ఇస్తాయో, పార్టీకి కార్యకర్తలు కూడా అంతే! వారి ఆధారంపైనే పార్టీల మనుగడ ఆధారపడి వుంటుంది. ముఖ్యంగా సైద్ధాంతిక నిబద్ధతపై పార్టీలు కొనసాగినప్పుడు, ఆయారాం గయా రాంల సంఖ్య తక్కువగా ఉండేది. కానీ 'కెరీర్ రాజకీయాలు' ఆధిపత్యం వహిస్తున్ననేటి కాలంలో 'సిద్ధాంతాల' స్థానాన్ని 'అధికారం' ఆక్రమించింది. ఈ నేపథ్యంలో పార్టీల కార్యకర్తలు తప్పనిసరి పరిస్థితుల్లో తమ ప్రచార వ్యూహాలను కూడా మార్చుకోవలసి వస్తోంది. ఏ నాయకుడిని వ్యతిరేకించకుండా, తమ నాయకుడికి అనుకూలంగా ప్రచారం చేసుకోక తప్పడంలేదు. తమ పార్టీకి ప్రత్యర్థిగా ఉన్నాడని గుడ్డిగా అతనికి పూర్తి వ్యతిరేక ప్రచారం చేస్తే, రేపు ఆయనే తమపార్టీలో చేరినట్లయితే తమ పరిస్థితేంటనేది ఆలోచిం చుకోవా ల్సిన పరిస్థితి నెలకొంది. అందువల్లనే కొన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు 'లౌక్యం'గా వ్యవహరించడం కనిపిస్తోంది. కానీ మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం, చేరిన కొత్తనాయకు లు వారి అనుచరగణం ఆధిపత్యం, మొదట్నుంచీ పార్టీని నమ్ముకున్న పార్టీలకు పెను సంకటంగా మారింది. ఫలితంగా ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. 'కెరీర్'కు ప్రాధాన్యం ఇచ్చే నాయకులు తమతోపాటు తమకు నమ్మకస్తుల్కైన వారిని కూడా వెంటబెట్టుకు వెళు తుంటారు. వీరు కొత్తగా చేరిన పార్టీలో తమ నాయకుడి అండ, అధిష్టానం తీసుకున్న నిర్ణయం ఇచ్చిన దన్నుతో స్థానిక కార్యకర్తలపై ఆధిపత్యం అవసరమైనే జులుం ప్రదర్శిస్తుండటం వర్తమాన చరిత్ర!

**ఈ పరిణామాలు ఆయా పార్టీల అధినాయకత్వాలకు తెలియవా?**

అంటే తప్పక తెలుసుననే సమాధానం వస్తుంది. కానీ వారి పరస్థితి వారిది! అధికారం పరమపద సోపానమైనప్పుడు ఈ పరిణామాన్ని ఆహ్వానించక తప్పదు. ఇక్కడ వారికి కార్యకర్తలు కాదు, గెలిపించే దమ్మున్న నాయకుడు ముఖ్యం! సదరు నాయకుడు ఆ భారాన్ని నెత్తిన వేసుకున్నప్పుడు ఇక కార్యకర్తలతో పనేంటి? నిజంగా ఇది విచిత్ర పరిస్థితి! ఈ పరిణామాలు క్షేత్రస్థాయి కార్యకర్తల్లో కూడా గాలివాట అనుకూల వైఖరిని ప్రోత్సహి స్తున్నాయి. అంటే ఎవరూ ఎవరికీ వ్యతిరేకం కాదు! అంతా మనవాళ్లే! పార్టీ ప్రధానం కాదు, భవిష్యత్తు ప్రధానం! ప్రజాస్వామ్యంలో చోటుచేసుకుంటున్న ఈ విపరిణామం వల్ల కొత్తవారికి ఛాన్స్ మాట అట్లా వుంచి, ఉన్న నాయకులే వేర్వేరు పార్టీల జెండా కింద పోటీచేయడం, వున్న కొద్దిమందిలోనే ఎవరినో ఒకరిని ఎన్నుకోవాల్సి రావడం ప్రజలెదుర్కొంటున్న దుస్థితి! ఇక్కడ సీసాలు పాతవే, సారా పాతదే...కాకపోతే సారా సీసాలు మారు తుంది! అంతే! ఇటువంటి పరిస్థి తుల్లో కార్యకర్తలు రాజకీయాల్లో ఎదగడం చాలా కష్టమే! వీరు తమ మనుగడకోసం రంగులు మార్చే రాజకీయాలకు అలవాటు పడితే తప్ప, ఈ వైకుంఠపాళిలో 'పాము కాటు' కు గురికాక తప్పదు. దురదృష్టవశాత్తు నిబద్ధత కలిగిన కార్యకర్తలకు ఇదే అనుభవం ఎదురవుతోంది! ఫలితంగా కార్యకర్త అనే పదానికి 'నిర్వచనం' మారిపోతున్నది. ప్రజాస్వా మ్య మనుగ డ, దాని దిశ కొత్తపుంతలు తొక్కుతోంది. ఇది మంచికా,చెడుకా అన్నది కాలం నిర్ణయించాల్సిందే!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి

TELUGU DAILY

వసంతాల అక్షరోద్యమం

మంగళవారం 23-04-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 21 రూ॥ 6.00



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్







# "మంత్రి కొండా సురేఖ" పాలాభిషేకం ఎందుకు ఆగింది?

## అసలు సీకేఎం కాలేజీలో ఏం జరుగుతోంది!

- ఫ్లెక్సీలు తయారు చేశారు "మంత్రి సురేఖ" పాలాభిషేకం ఆపమని చెప్పింది ఎవరు.?
- "సీకేఎం" కళాశాల విచారణ కమిటీ వేస్తామని ఆదేశాలు ఇచ్చిన "కొండా సురేఖ"
- **కళాశాలలో ఆ "అక్క"కు సంబంధం ఏంటి.?**
- మాజీల పేరుతో పూర్వ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నది ఎవరు.?
- తప్పులు జరుగుతున్నప్పుడు ప్రశ్నించాల్సిన ఉద్యమకారులు తప్పు వైపే ఎందుకు ఉన్నారు?
- **మంత్రిని బదనాం చేస్తున్న మంత్రి అనుచరులు.?**
- ఇప్పటికైనా అసలు విషయాలు తెలుసుకొని తక్షణమే క్షేత్రస్థాయిలో ఎంక్వయిరీ చేయించాలి.?
- నాకు సంబంధమే లేదు నాకేమీ తెలియదు అంటున్న మాజీ ప్రిన్సిపాల్?

## మీ "నేటిధాత్రి"లో ఎక్స్ క్లూజివ్ గా



## ఎన్నికలు అయ్యాక రైతుల రుణమాఫీ చేస్తాం

హైదరాబాద్ ,నేటిధాత్రి:
ఆగస్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం నిజామాబాద్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. ఆరో గ్యారంటీ రైతుల రుణమాఫీ పథకం చేపట్టే లోపే ఎన్నికల కోడ్ వచ్చిందని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే రుణమాఫీ ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి తీరుతామన్నారు.



## కరీంనగర్ పార్లమెంట్ మనదే

### కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడుదాం: కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేద్దామని.. కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల పట్టణ క్లస్టర్ స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో కేటీఆర్ పాల్గొని, పార్లమెంట్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో చాలాస్థానాల్లో స్వల్ప మెజారిటీ తేడాలో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పై వంద రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే విజయావకాశాలు మెండుగా ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే ఫ్రీ బస్సు తీసేస్తాం అంటున్నారని.. దానిపై ప్రజలు ఆలోచన చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. ఐదేళ్లలో ఒక్క పాఠశాల, ఒక్క కళాశాల తీసుకొచ్చాడా ? ఓ గుడి కట్టాడా ? ఒక్క పరిశ్రమనైనా తీసుకువచ్చారా? అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న కేసీఆర్ రోడ్ షో సిరిసిల్లలో ఉంటుందన్నారు.



# అసైన్డ్ ల్యాండ్ ,బఫర్ జోన్లు హాంఫట్!

- "లష్కర్ గూడ" లో నిబంధనలకు కు రియల్టర్ల తూట్లు
- సహకరిస్తున్న హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు
- వందల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రభుత్వం
- అసైన్డ్ ల్యాండ్స్ కబ్జా చేశారని లీజుకు రాయించుకున్నారని ఆవేదన
- అన్ని అనుమతులు ఉన్నాయని ప్లాట్ల కొనుగోలు దారులకు బురిడీ

## "శ్రీ ఇన్ ఫ్రా డెవలపర్స్" సంస్థ మోసగించిందని స్థానికుల ఆరోపణలు

"నేటిధాత్రి" స్టేట్ బ్యూరో:
అక్రమాలను, అవినీతిని అరికట్టాల్సిన ఆఫీసర్లే చేతివాటాలకు అలవాటై నిబంధనలను తుంగలో తొక్కేస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కాలువలు, అసైన్డ్ భూములు, బఫర్ జోన్లు లాంటి ప్రభుత్వ భూములను కబ్జాలు చేసి.. మేము చేసేవే "లేఅవుట్లు".. అమ్మేవే "ప్లాట్లు" అనేలా వ్యవహరిస్తున్నారు. పర్మిషన్లు ఇచ్చే ముందు వెంచర్లు, ప్లాట్లు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించి అన్ని పక్కాగా ఉన్నప్పుడే అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు.. చేతులు తడిపితే చాలు.. అసైన్డ్ ల్యాండ్ ఉన్నా.. అది వరద ప్రభావిత ముంపు ప్రాంతమైనా పర్మిషన్లు ఇస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. "అందినకాడికి దోచుకో.. పర్మిషన్లు ఇచ్చుకో" అనే పద్ధతిలో "ఇరిగేషన్, హెచ్ఎండీఏ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది వ్యవహరిస్తున్నట్లు "అబ్దుల్లాపూర్ మెట్" మండలంలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇక అసైన్డ్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన ఆర్ఐ, ఇతర రెవెన్యూ అధికారులు రియల్ వ్యాపారులు ఎకరాలకు ఎకరాలు కలుపుకొని వెంచర్లు వేస్తున్నా.. వారికి దాసోహమై చూసీ చూడనట్లు వదిలేస్తున్నట్లు తెలుస్తోంది.

**"లష్కర్ గూడ", "ఇనాంగూడ" పరిధిలో.. వెలిసిన అక్రమ వెంచర్లపై "నేటిధాత్రి" లో త్వరలో వరుస కథనాలు..**

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
19-04-2024 శుక్రవారం

# నీటి సంపులో పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

**హైదరాబాద్, నేటిధాత్రి:** రాయదుర్గంలో విషాదం చోటు చేసుకుంది. నీటి సంపులో పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి(24) మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన అంజయ్యనగర్‌లో ఓ హాస్టల్‌లో చోటు చేసుకుంది. హాస్టల్‌లోని సంపు పై కప్పు తెరిచి ఉండటంతో ప్రమాదవశాత్తు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అందులోపడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని వెలికితీసి పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. హాస్టల్ యజమానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అంతరాయం నిరంతరం

♦డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లపై పెరుగుతున్న లోడు



**డెస్క్, నేటిధాత్రి:** నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఆ శాఖ చర్యలు చేపట్టినా.. క్షేత్ర స్థాయిలో మాత్రం పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటున్నది. తరచూ సరఫరాలో అంతరాయం షరా మామూలే అన్నట్లుగా మారింది. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్) నుంచి ఇంటికి వెళ్లే లైన్లపై వేసవి కాలంలో లోడ్ గణనీయంగా పెరుగుతున్నది. దీనివల్ల డీటీఆర్ వద్ద ఉండే ఫ్యూజ్ బాక్సులో పవర్ ట్రిప్ అయి సరఫరా నిలిచిపోతోంది. శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్‌లో ఉన్న సీపీఐ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో 15 నిమిషాల పాటు అంతరాయం ఏర్పడింది. స్పందించిన సిబ్బంది వెంటనే సరఫరాను పునరుద్ధరించారు. ఇలా నగరంలో ఒక్క చోటే కాదుం తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం 5,10,15 నిమిషాల పాటు ఉంటున్నది. ఒక విద్యుత్ కార్యాలయం సెక్షన్ పరిధిలో 20-30వేల కనెక్షన్లు ఉంటే, వాటికి కరెంటు సరఫరా చేసేందుకు సబ్ స్టేషన్ నుంచి వచ్చే ఫీడర్ల పరిధిలో పదుల సంఖ్యలో డీటీఆర్‌లు ఉంటాయి. ఇలా పదుల సంఖ్యలో ఉన్న డీటీఆర్‌లపై వేసవిలో తరచూ లోడ్ పెరగడం వల్ల ఒకే సమయంలో పలు చోట్ల తలెత్తే అంతరాయాలను పునరుద్ధరించేంత సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండటం లేదు. డీటీఆర్ వద్దకు వెళ్లి ఫ్యూజ్ బాక్సులో సమస్యను పరిష్కరించాలంటే 5-10 నిమిషాల సమయం పడుతున్నది. క్షేత్ర స్థాయిలో ఉండే సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సరఫరాను పునరుద్ధరించాల్సి ఉంటుంది. ఫ్యూజ్ ఆఫ్ కాల్ సిబ్బంది తక్కువ ఉండడంతో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరికి వెళ్లి మరమ్మతులు చేయడానికి కొంత సమయం పడుతోంది. ఇలా ప్రతి రోజూ ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలోనే ఎక్కువ అంతరాయాలు వస్తున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. ఇది స్వల్ప కాలం అంతరాయం తప్ప, విద్యుత్ కోతలు కావని, సరఫరా నిలిచిపోయిన చోటుకు సిబ్బంది వెళ్లి సరి చేసేందుకు కొంత సమయం పడుతోందని చెబుతున్నారు.

# భూమాతను సంరక్షించుకుంటేనే మానవ మనుగడ సాధ్యం

➤ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్



**జైపూర్, (కోటపల్లి), నేటిధాత్రి:** ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ కోటపల్లి మండలంలోని సార్వాయిపేట గ్రామంలో అడవుల సంరక్షణ మరియు కాలుష్యం నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుతూ భూమిని పరిరక్షించుకోవడం పైననే భవిష్యత్ లో మానవాళి తో పాటు సమస్త జీవరాశుల మనుగడ ఆధారపడి ఉంటుందని, కాలుష్యరహితమైన పర్యావరణాన్ని అందించడమే భావితరాలకు మనమిచ్చే గొప్ప బహుమతియని,అటవీ ప్రాంతం లో ప్లాస్టిక్ వ్యర్థాలను ఇష్టా రీతిన పడేస్తున్నారని తద్వారా వాటితో పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని,అడవిలో సంచరించే మూగ జీవరాశులు వీటిని తిని మృత్యు వాత పడుతున్నాయన్నారు.సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ నియంత్రణ కు ప్రతి ఒక్కరూ సహకరించాలని,భూమి పై కాలుష్య నివారణకు చెట్లు విరివిగా ప్రతి ఒక్కరూ పెంచాలన్నారు.అడవులు, ప్లాంటేషన్ లు ముఖ్యంగా ఎండా కాలంలో అగ్ని ప్రమాదాల బారిన పడకుండా కాపాడడం మనందరి బాధ్యతగా భావించి అటవీ శాఖ వారికి ప్రతిఒక్కరు సహకరించాలన్నారు.అనంతరం సర్వాయిపేట కు సమీపంలో గల అటవీ అభివృద్ధి సంస్థకు చెందిన నీలగిరి ప్లాంటేషన్, పరిసర ప్రాంతాల్లో పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను వాచర్ల సహాయంతో తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఫీల్డ్ సూపర్ వైజర్ శ్రీనివాస్, వాచర్ లు సాయికిరణ్, లచ్చన్న, ఓదెలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఏఎస్ఐ సస్పెండ్ చేసిన సీపీ శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, నేటిధాత్రి:** ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన అధికారిపై వేటుపడింది. కోడ్ ఉల్లంఘించిన సైదాబాద్ ఏఎస్ఐ ఉమాదేవిని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి మాధవీలత ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో ఏఎస్ఐ ఉమాదేవి మాధవీలతను ఆలింగనం చేసుకున్నారు. దీంతో ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ సంఘటనపై విచారించిన సీపీ ఉమాదేవిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.




# కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచలం ఎమ్మెల్యే

**భద్రాచలం, నేటిధాత్రి:** ఈరోజు భద్రాచలంలో పోదెం వీరయ్య క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు




# కాంగ్రెస్ పార్టీలోకి ధర్మన్న

- ♦కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే గండ్ర
- ♦పూర్వవైభవం దిశగా కాంగ్రెస్ అడుగులు
- ♦రాలిపోతున్న గులాబీ రేకులు
- ♦వరుసగా బీఆర్ఎస్ ను వీడుతున్న నేతలు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** లోక్ సభ ఎన్నికల ముందు భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటున్నారు. మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న తన అనుచరులతో కలిసి సోమవారం బీఆర్ఎస్ ను వీడి సొంతగూటికి వెళ్లారు. భూపాలపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోటే ధర్మన్న చేరికతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సంతరించుకునే దిశగా అడుగులు వేస్తోంది. గట్టిపట్టున్ననేతగా..బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కిరణంగా పేరుగాంచిన..ధర్మన్న చేరికతో..బీఆర్ఎస్ పార్టీకి ఊహించని రీతిలో భారీ షాక్ తగిలినట్లయింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన ధర్మన్న, సర్పంచ్ గా విశేష సేవలందిస్తూ..సౌమ్యుడిగా..పిలిస్తే పలికే ఆపద్బాంధవుడిలా..మండల ప్రజల మన్ననలు పొందారు. ఆయన చేరిక కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూర్చినట్లయింది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కలపల్లి రాజు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, ఏలేటి శివ రెడ్డి, క్యాతరాజు సాంబమూర్తి తదితరులున్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటాం

➤బాధిత కుటుంబాలను పరామర్శించిన కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**కరకగూడెం,, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా. నేటిధాత్రి:** ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని అంగరిగూడెం, చొప్పాలా, రేగుళ్ళ, గొల్లగూడెం గ్రామాలలో నిన్న ఉరుములు గాలి దుమ్ముతో కురిసిన వర్షానికి కూలిపోయిన ఇల్లులను పైకప్పులను పరిశీలించి, అదేవిధంగా పిడుగుపాటుకు మృతి చెందిన గోగు రాంబాబు రైతుకు చెందిన రెండు ఎడ్లను,సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎవరు అధైర్య పడొద్దు అని వారికి జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎర్ర సురేష్ , భూక్య అర్జున్ , భూక్య రామదాసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఉదారత చాటుకున్న జన చైతన్య యూత్

**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఏగోలపు మల్లేశం భారతి దంపతులు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు జనచైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలను విరాళం అందజేశారు. ఈకార్యక్రమంలో కర్ర విద్యాసాగర్ రెడ్డి, రాగుల తిరుపతి, కోయల్కర్ శ్రీనివాస్, కొండ మునీందర్, కొలిపాక మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# వనపర్తి లో ఎన్నికల కోడ్ ఉల్లంఘున ?

**వనపర్తి, నేటిదాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో కామన్ సెంటర్లో మాజీ మంత్రి ఫోటోతో ఉన్న గొడుగులు కూరగాయల వ్యాపారులు పండ్ల వ్యాపారులు పెట్టుకున్నారు . పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది “ కమాన్ సెంటర్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గొడుగులు వ్యాపారులు పెట్టుకోవడంపై ప్రజలు ఎన్నికల కోడు అమల్లో ఉన్నందున గోడుగులు పెట్టుకోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు జిల్లా ఎన్నికల అధికారులు వెంటనే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మాజీ మంత్రి ఫోటో తో ఉన్న గొడుగులను తొలగించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఏం ఏ ఖాదర్ పాషా డిమాండ్ చేశారు



# సిపిఐ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ




**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో 138వ మే డే పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండలం రాళ్ల పేట గ్రామంలో అమాలి సంఘం నాయకుల గౌరవ అంజయ్య శంకర్ కార్మికుల ఆధ్వర్యంలో 138 పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని ఇట్టి కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు అమాలి సంఘం నాయకులు సోమ లక్ష్మి రాజ్యం సోమ మల్లయ్య గణాది అంజయ్య బోయిని నారాయణ కుమ్మరి రాజు కనకయ్య నారాయణ ఎల్లయ్య మహేష్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ స్కూల్లో ఎస్ ఏ 2 పరీక్షల నిర్వహణ తీరు పరిశీలన

♦ఉమ్మడి జిల్లా పరీక్షల బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ భద్రయ్య.

**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలో నీ ప్రభుత్వ పాఠశాలలో జరుగుచున్న ఎస్ఏ 2 పరీక్షల పనితీరును సోమవారం రోజున ఉమ్మడి జిల్లా పరీక్షల బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యం నిర్ణయించుకొని ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత స్థానాలను చేరుకొని తల్లిదండ్రుల పేరు ప్రతిష్టలను నిలుపుతారని అన్నారు, మండలం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలించి విద్యార్థులు వేసవి సెలవులను మంచి అవకాశంగా భావించి సెలవులను వృధా చేయకుండా తర్వాత తరగతి టెక్స్ట్ బుక్స్ ను ఉపయోగించుకొని చదవాలని. రాత ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులు లక్ష్యం నిర్ణయించుకుని దానిని చేరడానికి ప్రణాళికలు రూపొందించుకోవాలని సమాజంలో పేరు ప్రతిష్టలు గడించాలని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా పరీక్షలు పూర్తి అవుతున్నందున జవాబు పత్రములను మూల్యాంకనము చేసి ఐ ఎస్ ఎం ఎస్ పోర్టల్ నందు మార్కులను నమోదు చేయాలని అటు పిదప విద్యార్థుల ప్రగతి పత్రంలను ప్రింట్ తీసి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు 23/04/2024నాడు అందజేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.



మొగుళ్లపల్లీ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్ళపల్లి నందు ఎస్ ఎ 2 పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించి ఏర్పాట్ల విషయంలో ప్రధానోపాధ్యాయులు విజయ పాల్ రెడ్డి తగు శ్రద్ధ తీసుకున్నందుకు సంతృప్తి .అభినందనలు వ్యక్తం చేశారు. వీరితో జడ్పీహెచ్ఎస్ మొగుళ్ళ పెల్లి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయపాల్ రెడ్డి. కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ సుమలత. కోఆర్డినేటర్ చంద్రంమౌళి ఉన్నారు.

## మొగుళ్ళపల్లి యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెరుగు సురేష్ గౌడ్



**మొగుళ్లపెల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెద్దకొమటీ పల్లి గ్రామానికి చెందిన మెరుగు సురేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ ఉత్తర్వులను జారీ చేయగా, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా సురేష్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులున్నారు.

## 24 నుండి పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం



**నిజాంపేట, నేటిధాత్రి :**
నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల ద్వితీయ వార్షికోత్సవం ఈనెల 24 నుండి ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని సంఘం నాయకులు తెలిపారు... ఈ మేరకు నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గల పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఈనెల 24 నుండి 26 వరకు కొనసాగుతుందని ముదిరాజ్ సంఘం నాయకులు తెలిపారు. మొదటవ రోజు పోచమ్మ బోనాలు, రెండవ రోజు పెద్దమ్మ పెద్దిరాజుల పెద్దమ్మ బోనాలు, మూడవరోజు పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. కళ్యాణ అనంతరం దేవాలయం వద్ద బైండ్ల వారిచే గావు పట్టడం ఉంటుందన్నారు. అనంతరం మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని సంరక్షించి భూగర్భ జలాల పెంపుకు చర్యలు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
ప్రాణకోటికి మూలాధారమైన నీటిని జాగ్రత్తగా కాపాడుకోవడానికి, ప్రస్తుత మన అవసరాలతో పాటు భవిష్యత్ తరాల అవసరాలకు ఉపయోగపడేలా ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి వర్షపు నీరు ఏ మాత్రం వృధా చేయకుండా భూగర్భ



జలాలను పెంపొందించేలా ప్రతి ఇంట్లో తప్పని సరిగా ఇంకుడు గంతలు ఏర్పాటు చేసుకోవడానికి వర్షపు నీటిని సంరక్షించుకోవడం, వర్షపు నీటి ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించి, ఇంటి రూఫ్ పైన పడే వర్షపు నీటిని వృధా చేయకుండా స్టోరేజ్ చేసి, భూగర్భ జలాలను పెంచే దిశగా జిహెచ్ఎంసి పరిధిలో చర్యలు చేపట్టారు. అందులో భాగంగా జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్లో సోమవారం ప్లంబింగ్ వర్కర్లు, మేస్త్రీ లకు నగరంలో నీటి సమస్యలు రాకుండా చూడటం, తగిన పరిష్కారం, వర్షపు నీటి సంరక్షించుకోవడం, భూగర్భ జలాలు పెరిగేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణను ఇచ్చారు. వర్షపు నీటిని నిల్వ చేయడానికి అందుబాటులోకి వచ్చిన వినూత్న ప్రాసెస్‌ల గురించి తెలిపారు.
ఈ సందర్భంగా ఈపిటిఆర్ఐ కన్సల్టెంట్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ ప్రాజెక్ట్ సీఈవో కల్పనా రమేష్ నీటి సంగ్రహం, వినియోగం, వాడిన నీటిని శుద్ధి చేసి తిరిగి ఉపయోగించడం, కాలుష్యాన్ని నివారించడం, రీఛార్జ్ పిట్స్, నీటిని నేల పొరల్లో ఇంకించే విధానం, నీటిని శుద్ధి చేసే విధానాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఇంటి కప్పు పై వర్షపు నీటిని ఏ విధంగా సంరక్షించుకోవాలి అన్న దాని పై రూపొందించిన వీడియోల ద్వారా వివరించారు. ఓడికే యాప్ డౌన్లోడ్ చేసుకుని ఏమైనా సందేహాలు ఉంటే యాప్ ద్వారా అడగవచ్చు అని సూచించారు. అనంతరం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత, ఇంజక్షన్ బోర్‌ను వారికి చూపించారు. ఈనెల 24 మరియు 25వ తేదీల్లో కూడా వర్షపు నీటి సంరక్షణపై ప్లంబింగ్ నిపుణుల శిక్షణ నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు గూగుల్ ఫారం https://forms.gle/rJnheoVKSEU4VDnJA లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అదేవిధంగా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమవద్ద పని చేస్తున్న, తెలిసిన ప్లంబర్‌లు, మేస్త్రీలకు తెలిపి శిక్షణ పొందేలా ప్రోత్సహించాలని అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి కోరారు. శిక్షణానంతరం ప్లంబర్ వర్కర్లు, మేస్త్రీలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ (యుసిడి) వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఐదు రోజుల కన్యకాపరమేశ్వరి దేవి పూజా ఉత్సవాలు

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కుందారం గ్రామం లో వైశ్య సామాజిక వర్గం వారంతా కలిసి అమ్మవారి అత్యంత విశిష్టమైన అవతారం అయినటువంటి కన్యకా పరమేశ్వరి దేవత విగ్రహాన్ని ప్రతిష్టించి గత ఐదు రోజుల నుండి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలందరూ పాడి పంటలతో, పశుసంపదలతో, సుఖ సంతోషాలతో ఆయురైరోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ఐదు రోజుల నుండి ప్రతి రోజు ఉదయం సాయంత్రం నిత్య పూజా కార్యక్రమాలు చేపట్టారు. వైశ్య పీఠాధిపతి శ్రీనివాసులు తన చెంత ఉన్న కన్యకా పరమేశ్వరి దేవి



మాత పీఠాన్ని ప్రతి గ్రామంలో పెట్టి పూజలు నిర్వహిస్తారని గ్రామంలోని స్థానిక వైశ్యులు పేర్కొన్నారు. ఐదు రోజులు విధిగా భక్తిశ్రద్ధలతో నిష్టగా నిత్య పూజలు చేస్తూ రోజుకో విధానమైన పూజ చేస్తూ భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు .ఐదు రోజుల పూజా కార్యక్రమంలో భాగంగా సోమవారం చివరి రోజు కాగా ఘనంగా సేవించి పీఠాన్ని కదిలించి పూజా కార్యక్రమాలు ముగించారు. ఈ ఐదు రోజులు కుందారం గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది చుట్టుపక్కల గ్రామాల నుండి కూడా చాలామంది భక్తులు పూజా కార్యక్రమాలకు హాజరైనారు.

# మావోయిస్టు పోస్టర్లు విడుదల

➤సమాచారం ఇచ్చినవారికి నగదు బహుమతి..!

➤వాల్ పోస్టర్ అవిష్కరించిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్

**రామగుండం , నేటిధాత్రి :**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి గారు మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐ పీస్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఇతర అధికారులతో కలిసి ప్రజలు.. మావోయిస్టులకు సహకరించొద్దంటూ మావోయిస్టుల వివరాలతో పోస్టర్లు కరపత్రాలను విడుదల చేశారు.పోస్టర్లో ఉన్నవారి గురించి తెలిస్తే.. పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. లేకపోతే.. ఫోన్ నెంబర్లు : సి.పి. రామగుండం– 08728 271333, డి.సి.పి. పెద్దపల్లి– 8712656502, డి.సి.పి. మంచిర్యాల– 8712656503, %చీ× దీ% 8712656596,నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టుల గురించి సమాచారం తెలియజేసిన వారికి.. పోస్టర్లలో ఉన్న



విధంగా నగదు బహుమతి అందిస్తామని పోలీసులు స్పష్టం చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని భరోసా ఇచ్చారు. అదేవిదంగా అజ్ఞాతంలో ఉన్నటువంటి మావోయిస్టు సోదరులు పోరాటం చేయాల్సింది అడవిలో కాదు అందరి మధ్య ప్రజా జీవనంలోకి వచ్చి ప్రజా సమస్యల పై చట్ట బద్దంగా పోరాడాలని ప్రజలచే ఎన్నుకోబడి చట్టసభల్లోకి ఎన్నికై పోలీసుల గౌరవ వందనం పొందాలి సీపీ అన్నారు.

## పల్లె నుండి పార్లమెంటుకు..నీలం మధు గెలుపు అవసరం..?

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్

**కొల్చారం (మెదక్ ), నేటిధాత్రి:**
మారుమూల గ్రామం నుండి పార్లమెంటుకు పోవాలంటే ముదిరాజ్ బిడ్డ నీలం మధు గెలుపు అవసరమని కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులూరి మల్లేశం గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ ముదిరాజ్ ముద్దుబిడ్డ , నిరుపేద కుటుంబాల అండగా నిలిచే నీలం మదును గెలిపించే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పట్టుదలతో కాంగ్రెస్ పార్టీకి పని చేసి మన మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మదును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మల్లేశం గౌడ్ అన్నారు.



## ఘనంగా అంగన్ వాడీ కేంద్రం వార్షికోత్సవం

**చందుర్తి, నేటిధాత్రి :**
చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంగన్ వాడీ కేంద్రం వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వార్షికోత్సవంలో బాగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలైనా పాటలకు చిన్నారి విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు తల్లిదండ్రులను చూపర్లను ఎంతగానో ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతి రావు ఉపాధ్యాయులు శ్రీనివాస్ అంగన్వాడి ఉపాధ్యాయులు



ద్యావనపల్లి జ్యోతి ,తూము అనిత, సంటి సంధ్య మ్యాకల మంజుల అంగన్వాడి ఆయాలు చిన్నారి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎంకేకే స్కామ్ లో నిందితులు అరెస్ట్

**రామగుండం, నేటిధాత్రి :**
రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపీఎస., (ఐజి) గారు రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుల అరెస్టు వివరాలు వెల్లడించడం జరిగింది.

**నిందితుల వివరాలు :** 1) మల్లికార్జున్, ని: హైదరాబాద్ . 2) సలీం జాఫర్, ని: నర్సంపేట, 3) వెంకటేష్, ని: నర్సంపేట, 4) దేవేందర్, ని: మంచిర్యాల

**రికవరీ చేయబడిన వస్తువులు:** 1) ఫేక్ ఫింగర్ ప్రింట్స్, 2) ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారీకి సంబంధించిన మెటీరియల్. 3) అభ్యర్థుల అటెండన్స్ రిజిస్టర్ మరియు డాక్యుమెంట్. 4) ల్యాప్ టాప్, బయోమెట్రిక్ మిషన్.

వివరాల్లోకి వెళితే....కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి కౌశల్య కేంద్ర్ (%ూవీఖఖ%) అనే పథకం ద్వారా దేశంలోని నిరుద్యోగ యువత ఉపాధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ కోసం ఉచితంగా పలు కోర్స్ లను అందిస్తుంది. ఇట్టి స్కీం ను ప్రభుత్వం భోపాల్ కేంద్రంగా నిర్వహించబడుతున్న అల్టిమేట్ ఎనర్జీ రిసోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా దేశంలోని నిరుద్యోగ యువకులలో స్కిల్స్ డెవలప్మెంట్ ను పెంపొందించడం కొరకు ఇట్టి సంస్థ కు భాధ్యతలు అప్పగించినది. ఈ యొక్క సంస్థకు సంబందించి మన తెలంగాణ రాష్ట్రం లో హైదరాబాద్ నందు ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగింది. భోపాల్ లో హెడ్ ఆఫీస్ ఆర్గనైజర్ గా సాహిల్ వలి మరియు తెలంగాణ హెడ్ ఆఫీస్ అయిన హైదరాబాద్ లోని మధురానగర్ నగర్ నందు వున్న ఆఫీస్ ఇంచార్జ్ గా అవునురి శ్రీనివాస్ భాద్యతలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ ఆఫీస్ పరిధిలో మన రాష్ట్రంలో మంచిర్యాల తోపాటు హుజూర్ నగర్ మరియు జనగామ లో ఈ యొక్క సంస్థ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లు వున్నాయి. మంచిర్యాల సెంటర్ ఆర్గనైజర్ గా నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన మల్లికార్జున్ అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. గత 2020 నుంచి ఏడాదికి 320 మందికి చొప్పున ప్రతి సెంటర్ లో నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ లలో ట్రైనింగ్ ఇవ్వడం జరుగుచున్నది. యువకులకు ఇట్టి కోర్సులలో ట్రైనింగ్ కల్పించినందుకు గాను కేంద్ర ప్రభుత్వం గతంలో ఒక్కొక యువకునికి పదమూడు వేలు చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగినది. కానీ ఈ సవంత్సరం నుండి 720 మందికి పెంచినది మరియు ఒక్కొక్క యువకుని ట్రైనింగ్ కొరకు మూడువేల రూపాయలు చొప్పున కేటాయించడం జరిగినది. ఇట్టి కోర్స్ లకు హాజరు అయ్యే అభ్యర్థుల అటెండెన్స్ ఆధారంగా మాత్రమే నిధులు కేటాయించబడుతాయి.



మంచిర్యాలలోని సెంటర్‌లో ఈ సంవత్సరం 300 అభ్యర్థులు తమ పేర్లను నమోదుచేసుకోవడం జరిగింది. అందులో కూడా ప్రతి రోజు సగటున 50 మంది యువకులే హాజరు అవుచున్నారు. అందువలన సంస్థ కు హాజరు శాతం ప్రకారం తక్కువ నిధులు కేటాయించబడుతున్నాయి. దానివలన సంస్థ కు రాబడి తక్కువ కావడం వలన హెడ్ ఆఫీస్ నిర్వాహకుడు



సాహిల్ వలి మరియు హైదరాబాద్ ఆఫీస్ ఇంచార్జ్ అవునురి శ్రీనివాస్ యొక్క సూచన మేరకు మంచిర్యాల సెంటర్ ఇంచార్జ్ మల్లికార్జున్ తనకు పరిచయస్థుడైనా నర్సంపేట కు చెందిన విజయ్ అనే వ్యక్తి యొక్క సూచన మేరకు నర్సంపేట కు చెందిన సలీం జాఫర్ మరియు వెంకటేశ్వర్లు యొక్క సహాయంతో 250 మంది అభ్యర్థుల ఫేక్ ఫింగర్ ప్రింట్ లను తయారు చేసి గైర్హాజరు అయిన అభ్యర్థుల యొక్క అటెండెన్స్ ను కూడా అట్టి ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ద్వారా బయోమెట్రిక్ మిషన్ లో నమోదు చేసి అందరు అభ్యర్థులు హాజరు అయినట్లు రిపోర్ట్స్ ను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించి నిధులను కాజేయుచున్నారు. ఇట్టి స్కామ్ గురించి రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ గారికి సమాచారం రావడంతో వెంటనే టాస్క్ ఫోర్స్ వారిని రంగంలోకి దింపి మంచిర్యాల లో నిర్వహింపబడుతున్న సెంటర్ నందు సెర్చ్ చేసి అక్కడ ఆఫీస్ ఇంచార్జ్ గా వున్న దేవేందర్ ను విచారించగా ఈ యొక్క స్కామ్ గురించి తెలియడంతో సీపీ గారు మంచిర్యాల పోలీస్ లను ఇట్టి స్కామ్ గురించి విచారణ చేయవలసిందిగా డీసీపీ గారిని, ఆదేశించడంతో మంచిర్యాల పోలీస్ లు దేవేందర్ ను పట్టుకొని అతని ఆఫీస్ లో వున్న ఫేక్ ఫింగర్ ప్రింట్స్ ను మరియు ఆఫీస్ రికార్డ్స్ ను జప్తు చేసి ఇట్టి స్కామ్ నకు సంబందించి కేసు నమోదు చేసి సీపీ మరియు డీసీపీ గారి ఆదేశానుసరం విచారణ చేపట్టిన మంచిర్యాల పోలీస్ లు హైదరాబాద్ కు చెందిన మల్లికార్జున్ ను, నర్సంపేట కు చెందిన సలీం జాఫర్ ను మరియు వెంకటేష్ ను అదుపులోకి తీసుకొని వారివద్దనుండి ఫేక్ ఫింగర్ ప్రింట్ తయారు చేయుటకు ఉపయోగించే సామాగ్రి ని రికవరీ చేయడం జరిగింది. ఇట్టి స్కామ్ లో ముఖ్య సూత్రదారులైన భోపాల్ కు చెందిన సాహిల్ మరియు హైదరాబాద్ కు చెందిన అవునూరి శ్రీనివాస్ తదుపరి విచారణ అనంతరం అరెస్ట్ చేయవలసి వున్నది.

## గత పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షం సురక్షం

➤పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ విస్తృత ప్రచారం.

➤ఆర్ట్స్ కళాశాల మైదానంలో వాకర్స్‌తో మమేకం.

➤దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం.

➤వరంగల్ అభివృద్ధికి బిజెపిని గెలిపించాలని ఓటర్లకు ఆరూరి రమేష్ విజ్ఞప్తి.



**హన్మకొండ, నేటిధాత్రి :**
పదేండ్ల మోడీ పాలనలో దేశం సుభిక్షంగా సురక్షితంగా ఉందని అందుకు మరోసారి బిజెపికి ఓటు వేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరోజు రమేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఉదయం హన్మకొండ లోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో మైదానంలో వాకర్స్ తో కలిసి వాకింగ్ చేస్తూ వారితో మమేకమయ్యారు. దేశాభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారని, నరేంద్రమోడీ 10 సంవత్సరాల పాలనలో దేశం సుభిక్షంగా, సురక్షితంగా, అభివృద్ధి పదంలో పయనిస్తుందని, మరోసారి బిజెపికి ఓటు వేసి నరేంద్రమోడీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తులో యువత పాత్ర కీలకమని, ఈసారి వరంగల్ పార్లమెంట్ స్థానంలో బిజెపి అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి, మామునూరు విమానాశ్రయం, ఏనుమాముల వద్ద ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు ఇక్కడి యువత కు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికీ నరేంద్ర మోడీ కృషితో వరంగల్ నగరంలో స్మార్ట్



సిటీ అమృత్ పథకాలతోపాటు కాజీపేటలో రైల్వే వేగన్ పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ,రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు,కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమరేందర్ రెడ్డి,రావుల కిషన్,జిల్లా పదాదీకారులు అమర్నాథ్ రెడ్డి, మహేందర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, రాజశేకర్ రెడ్డి, నరెంట్ల శ్రీనివాస్,విజయ్,వాసుదేవ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, సతీష్,మల్లికార్జున్, పద్మజ,గోపిక,తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన సిరికొండ

**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన చింతల మల్లయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యుల్ని (నేడు)సోమవారం నాడు తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి తన ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.లి మానవ జీవనంలో చావు పుట్టుక సాధారణమైన విషయమే కాబట్టి బాధను దిగమింగుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు కుటుంబ సభ్యులు ఆవేదన చెందకూడదు అని ఓదార్చారు మీకు చేదుడు వాదోడుగా ఉంటానని మధుసూదనా చారి తెలిపారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా మండల్ నాయకులు చింతల రమేష్



ముదిరాజ్, పువ్వాటి హరికృష్ణ గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్, కొత్త శ్రీనివాస్, కోడెల రాజమల్లు, తణుకు మధు, వేణు వంక శ్రీదేవి, బాలకృష్ణ చంద్రమౌళి ,లంకెల రాజిరెడ్డి ,గోపు బిక్షపతి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో సెల్ఫోన్ల పట్టివేత



**వరంగల్, నేటిధాత్రి :**
వరంగల్ రైల్వే స్టేషన్ లో సోమవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. తనిఖీలలో భాగంగా 2, 3 ప్లాట్ఫారంలో అనుమాస్పదంగా కనపడిన అప్జిదాబాద్ కు చెందిన ప్రశాంత్ ను విచారించారు. బ్యాగులో సుమారు 3, 66 600 విలువచేసే బంగారు, వెండి నగలు, గడియారం వాచ్, 14మొబైల్ ఫోన్స్ స్వాధీనపరచుకున్నారు. ఈ వస్తువులన్నీ వరంగల్, కాజీపేట్ రైల్వే స్టేషన్ లలో ప్రయాణికుల వద్ద దొంగలించినట్టుగా ఒప్పుకున్నాడని వరంగల్ రైల్వే సీఐ నరేష్ సోమవారం తెలిపారు.

## జీవన్ రెడ్డి కి మద్దతుగా కదిలిన కాంగ్రెస్ శ్రేణులు

**డెస్క్, నేటిధాత్రి :**
మెట్ పల్లి మండలంలోని వెంపేట్, ఆత్మకూర్, జగ్గాసాగర్, వెల్లుల్ల గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు సోమవారం నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా ర్యాలీగా తీశారు. ఈ సందర్భంగా మండల బ్లాక్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మెట్ పల్లి మండలం నుంచి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కు ఓట్లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పిడుగు తిరుపతిరెడ్డి, నాయకులు



రాజిరెడ్డి, అంజిరెడ్డి, గోపిరెడ్డి లక్ష్మి నర్సయ్య, నూతుల రాజారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవి రద్దీ 20 రూట్లలో ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే..!

**డేస్క్, నేటిదాత్రి:**
దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. వేసవి రద్దీ నేపథ్యంలో వివిధ మార్గాలకు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు తెలిపింది. సికింద్రాబాద్ –ముజ ఫరాబాద్, ముజఫరాబాద్ %–% సికింద్రాబాద్, గోరక్‌పూర్–మహ బూబ్‌నగర్, మహబూబ్‌నగర్ %– % గోరక్‌పూర్, కొచ్చువెలి–షాలిమా ర్, షాలిమార్–కొచ్చువెలి, బెంగళూ రు–ఖరగ్‌పూర్, భువనేశ్వర్–యెహలంక, హుబ్బళ్లి–గోమతినగర్, తిన్‌సుకియా–బెంగళూరు, జబల్‌పూర్–కన్యాకుమారితో పాటు వివిధ మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ముజఫరాబాద్– సికింద్రాబాద్ (05293) మధ్య మంగళవారం ఈ నెల 23 నుంచి జూన్ 25 వరకు పది ట్రిప్పులు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. సికింద్రాబాద్– ముజఫరాబాద్ (05294) ప్రతి గురువారం ఈ నెల 25 నుంచి జూన్ 27 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. గోరక్‌పూర్–మహబూబ్‌నగర్ (05303) మధ్య ఈ నెల 20 నుంచి జూన్ 29 వరకు ప్రతి శనివారం రైలు నడిపించనున్నట్లు చెప్పింది. మహబూబ్‌నగర్–గోరక్‌పూర్ (05304) మధ్య ఈ నెల 22 నుంచి జులై ఒకటి వరకు ప్రతి సోమవారం రైలు అందుబాటులో ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే వివరించింది. ప్రత్యేక రైళ్ల వివరాలు



South Central Railway
SUMMER SPECIAL TRAINS
between various Destinations

In order to clear extra rush during summer season, Railways will run special train services between various destinations

| Sl. No. | Tr. No. | From - To | Day of Run | Date of Services | Trips |
|---|---|---|---|---|---|
| 1 | 05293 | Muzaffarpur – Secunderabad | Tuesdays | 23.04.2024 to 25.06.2024 | 10 |
| 2 | 05294 | Secunderabad – Muzaffarpur | Thursdays | 25.04.2024 to 27.06.2024 | 10 |
| 3 | 05303 | Gorakhpur – Mahbubnagar | Saturdays | 20.04.2024 to 29.06.2024 | 11 |
| 4 | 05304 | Mahbubnagar – Gorakhpur | Mondays | 22.04.2024 to 01.07.2024 | 11 |
| 5 | 06081 | Kochuveli – Shalimar | Fridays | 12.04.2024 to 31.05.2024 | 08 |
| 6 | 06082 | Shalimar – Kochuveli | Mondays | 15.04.2024 to 03.06.2024 | 08 |
| 7 | 06507 | SMVT Bengaluru – Kharagpur | Fridays | 12.04.2024 to 17.05.2024 | 06 |
| 8 | 06508 | Kharagpur – SMVT Bengaluru | Mondays | 15.04.2024 to 20.05.2024 | 06 |
| 9 | 02811 | Bhubaneshwar - Yelahanka | Saturdays | 13.04.2024 to 25.05.2024 | 07 |
| 10 | 02812 | Yelahanka - Bhubaneshwar | Mondays | 15.04.2024 to 27.05.2024 | 07 |
| 11 | 07305 | SSS Hubbali – Gomati Nagar | Saturdays | 13.04.2024 to 18.05.2024 | 06 |
| 12 | 07306 | Gomati Nagar - SSS Hubbali | Tuesdays | 16.04.2024 to 21.05.2024 | 06 |
| 13 | 05952 | New Tinsukia – SMVT Bengaluru | Thursdays | 02.05.2024 to 27.06.2024 | 09 |
| 14 | 05951 | SMVT Bengaluru - New Tinsukia | Mondays | 06.05.2024 to 01.07.2024 | 09 |
| 15 | 02122 | Jabalpur – Kanyakumari | Thursdays | 18.04.2024 to 25.07.2024 | 15 |
| 16 | 02121 | Kanyakumari - Jabalpur | Saturdays | 20.04.2024 to 27.07.2024 | 15 |
| 17 | 06071 | Ernakulam – New Delhi | Fridays | 19.04.2024 to 31.05.2024 | 07 |
| 18 | 06072 | New Delhi - Ernakulam | Mondays | 22.04.2024 to 03.06.2024 | 07 |
| 19 | 09069 | Surat – Brahmapur | Wednesdays | 17.04.2024 to 26.06.2024 | 11 |
| 20 | 09070 | Brahmapur – Surat | Fridays | 19.04.2024 to 28.06.2024 | 11 |

www.scr.indianrailways.gov.in South Central Railway - S.C.R. @SCRailwayIndia SCRailwayIndia South Central Railway @SCRailwayIndia

# తెలంగాణకు మరో మూడురోజులు వర్షసూచన

**డేస్క్, నేటిధాత్రి:**
తెలంగాణలో రాగల మూడురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వానలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ



మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ యెల్లో అలెర్ట్ జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరితో పాటు పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదైందని టీఎస్‌డీపీఎస్ వివరించింది.

# హిందువుల పార్టీ అని చెప్పుకునే బీజేపీ అగర్‌బత్తీలపై సైతం జీఎస్టీ వేసింది

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కఅన్నారు. కుల, మతాలకు అతీతంగా కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. అలాగే హిందూ పార్టీ అని చెప్పుకునే బీజేపీ అగరబత్తీల )పై కూడా జీఎస్టీ విధించిందని విమర్శించారు. ఇది ఆ పార్టీకి హిందులపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జీఎస్టీ తెచ్చి రూ. 54లక్షల కోట్లను పేదల నుంచి వసూలు చేశారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోసం



చేశారన్నారు. మోదీ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు. అలాంటి పార్టీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.

# కువైట్‌లో తొలిసారిగా హిందీలో రేడియో ప్రసారాలు

**డేస్క్,నేటిదాత్రి:**
కువైట్‌లో తొలిసారిగా హిందీలో రేడియో ప్రసారాలు ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని కువైట్‌లో భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ప్రతి ఆదివారం రాత్రి 8.30 నుంచి 9 గంటల వరకు ఎఫ్‌ఎం 93.3, ఎఫ్‌ఎం 96.3 ఫ్రీక్వెన్సీల్లో హిందీ కార్యక్రమాలు ప్రసారమవుతాయని తెలిపింది. హిందీలో కార్యక్రమాలను ప్రసారం చేయడంపై కువైట్ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖపై భారత రాయబార కార్యాలయం ప్రశంసలు కురిపించింది. కువైట్ రేడియోలో హిందీ ప్రసారాలు ప్రారంభంకావడం ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగు పరుచుకోవడంలో కీలకంగా మారనున్నాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. చాలా సంవత్సరాలుగా భారత్, కువైట్ మధ్య సత్సంబంధాలు కొనసాగుతూ వస్తున్నాయి. దాదాపు 10లక్షల మంది భారతీయులు కువైట్‌లో నివసిస్తున్నారు. ఇంజినీర్లు, డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు, శాస్త్రవేత్తలు, సాఫ్ట్‌వేర్ నిపుణులు,



మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్లు, ఆర్కిటెక్ట్‌లు, టెక్నీషియన్లు, నర్స్, రిటైలర్లు, వ్యాపారవేత్తలు సైతం ఇక్కడ నివాసం ఉంటున్నారు. భారతదేశం చాలాకాలంగా కువైట్‌కు వాణిజ్య భాగస్వామిగా ఉంది. రెండు దేశాలు దౌత్య సంబంధాల 60వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నాయి. ఏప్రిల్ 17న కువైట్‌లోని భారత రాయబారి ఆదర్శ్ స్వైకా.. కువైట్ ఉప ప్రధాన మంత్రి షేక్ ఫహద్ యూసఫ్ సౌద్ అల్ సబాను కలిశారు. ఈ సమయంలో, కువైట్ ప్రారంభించిన వలస–స్నేహపూర్వక చర్యలను భారత రాయబారి ప్రశంసించారు. ఈ విషయాన్ని కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది.

# ప్రేక్షకులపైకి దూసుకెళ్లిన రేస్ కారు ఏడుగురు దుర్మరణం



**డేస్క్, నేటిధాత్రి:**
ప్రశాంతంగా కారు రేస్ జరుగుతోంది. ఎలాంటి ఫీజు లేకుండా ఈ రేస్‌ను తిలకించే అవకాశం కల్పించడంతో ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. కార్లు రయ్‌రయ్ మంటూ దూసుకుపోతున్నాయి. ప్రేక్షకులు వాటిని చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఇంతలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఓ రేస్ కారు అదుపుతప్పి ప్రేక్షకులపైకి దూసుకెళ్లింది. అంతే అప్పటిదాకా ప్రేక్షకుల కేరింతలతో ఉర్రూతలూగిన రేస్ ప్రాంగణంలో ఒక్కసారిగా హాహాకారాలు వినిపించాయి. అతివేగంగా వచ్చిన కారు ప్రేక్షకులపైకి వెళ్లడంతో క్షణాల్లో అక్కడికక్కడే 27 మంది గాయపడ్డారు. రేస్ నిర్వాహకులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఏడుగురు మరణించారు. మరో 20 మంది చికిత్స తీసుకుంటున్నారు. వారిలో కూడా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శ్రీలంక రాజధాని కొలంబోకు 180 కిలోమీటర్ల దూరంలోగల ఫాక్స్ హిల్ సర్క్యూట్‌లో కారు రేస్ నిర్వహిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కొవిడ్ కారణంగా గత ఐదేళ్లుగా నిలిచిపోయిన ఈ కారు రేస్‌ను శ్రీలంకన్ ఆర్మీ తాజాగా నిర్వహించింది. ప్రేక్షకులు ఉచితంగా వీక్షించేందుకు అవకాశం కల్పించింది. కానీ ఈ రేస్ విషాద ఘటనతో అర్ధాంతరంగా నిలిచిపోయింది. కాగా, ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముందుగా ఓ కారు ట్రాక్‌పై బోల్తా పడటంతో ట్రాక్ మార్షల్స్ మిగతా డ్రైవర్లను స్పీడ్ తగ్గించమని పసుపు జెండాలను చూపించారు. కానీ ట్రాక్‌పై ఎర్రని దుమ్ములేవడంతో డ్రైవర్లకు ఆ పసుపు జెండాలు సరిగా కనిపించలేదు. దాంతో మార్షల్స్ సంకేతాలను లెక్కచేయకుండా కార్లు దూసుకెళ్లిన దృశ్యాలు వీడియోలో కనిపించాయి. బోల్తా పడిన కారు పక్క నుంచి ముందుగా దూసుకెళ్లిన ఎర్ర కారు అదుపుతప్పి జనాలపైకి వెళ్లింది. ఈ ప్రమాద దృశ్యాన్ని కింది వీడియోలో మీరు కూడా వీక్షించవచ్చు.

# ‘ఆ తీర్పును సవాల్ చేస్తాం బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్



**డేస్క్, నేటిధాత్రి:**
పశ్చిమబెంగాల్ ప్రభుత్వం 2016లో స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ ద్వారా చేపట్టిన ఉపాధ్యాయ నియామకాలు చెల్లవంటూ సోమవారం కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆ రాష్ట్ర స్కూల్ సర్వీస్ కమిషన్ స్పందించింది. కోల్‌కతా హైకోర్టు తీర్పును తాము పై కోర్టులో సవాల్ చేస్తామని తెలిపింది. పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ప్రతినిధి మజుందార్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. టీచర్ నియామకాలను రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఏం చేయబోతున్నారంటూ మీడియా అడిగిన ప్రశ్నకు పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ప్రతినిధి మజుందార్ సమాధానం ఇచ్చారు. హైకోర్టు ఇచ్చిన 300 పేజీల తీర్పును సమగ్రంగా చదివి, అర్థం చేసుకుని న్యాయపరమైన అంశాలపై చర్చిస్తామని అన్నారు. ఆ తర్వాత హైకోర్టు తీర్పును సవాల్ చేస్తామని తెలిపారు. కాగా, 2016లో మమతాబెనర్జి ప్రభుత్వం ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 25 వేలకుపైగా ఉపాధ్యాయులను నియమించింది. స్టేట్ లెవల్ సెలెక్షన్ టెస్ట్ ద్వారా ఈ నియామకాలు చేపట్టింది. అయితే ఈ నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపణలు రావడంతో కేసు కోర్టుకు వెళ్లింది. ఈ క్రమంలో ఇవాళ కోల్‌కతా హైకోర్టు ఆ నియామకాలు చెల్లవని తీర్పు చెప్పింది. ఆ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులు వారు అందుకున్న వేతనాలను 12 శాతం వడ్డీతో తిరిగి చెల్లించాలని ఆదేశించింది.

# ఆర్టీసీ డ్రైవర్‌పై ప్రయాణికుడి దాడి బస్సులు నిలిపేసిన డ్రైవర్లు

**వికారాబాద్, నేటిధాత్రి:**
వికారాబాద్ బస్టాండ్‌లో ఓ ప్రయాణికుడు అత్యుత్సాహం ప్రదర్శించాడు. ఆర్టీసీ డ్రైవర్‌పై ఆ ప్రయాణికుడు దాడికి పాల్పడ్డాడు. దీంతో బస్సులను డ్రైవర్లు నిలిపివేసి ఆందోళకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ డిపోకు చెందిన డ్రైవర్ రాములు.. టిఫిన్ చేసేందుకు వికారాబాద్ బస్టాండ్‌లో బస్సును నిలిపివేశాడు. బస్సులోనే కండక్టర్, డ్రైవర్ కలిసి టిఫిన్ చేసేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో నవాజ్ అనే ప్రయాణికుడు వచ్చి బస్సు ఆలస్యంపై ప్రశ్నించాడు. టిఫిన్ చేస్తున్నాం.. ఐదు నిమిషాల్లో బయల్దేరుతుందనిడ్రైవర్.. ప్రయాణికుడికి చెప్పాడు. అవేమి వినిపించుకోని నవాజ్.. డ్రైవర్‌ను అసభ్యపదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆర్టీసీ డ్రైవర్లంతా కలిసి దాదాపు 45



బస్సులను నిలిపేశారు. డ్రైవర్ రాములుపై దాడి చేసిన నవాజ్‌ను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నవాజ్‌పై ఆర్టీసీ అధికారులు వికారాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్సుల నిలిపివేతతో పరిగి, తాండూరు, హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

# కంటైనర్ కిందకు దూసుకెళ్లిన కారు వీడియో చూస్తే షాకవ్వాల్సిందే



**సూర్యాపేట, నేటిధాత్రి:**
మునగాల మండలం ముకుందాపురం సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆగివున్న కంటైనర్ కిందకు వేగంగా వచ్చిన ఓ కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులోనే మృతదేహాలను ఇరుక్కుపోయాయి. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని పోలీసులు విడుదల చేశారు. ఈ దృశ్యాలు అక్కడున్న పెట్రోల్ బంక్ సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. కారు అతివేగంతో కంటైనర్ కిందకు దూసుకెళ్లింది. వీడియోను చూస్తే షాక్ అవ్వాల్సిందే. మృతులను నవీన్ రాజా(29), భార్గవి(24)గా గుర్తించారు. వీరిద్దరూ హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే కంటైనర్ కింద ఇరుక్కుపోయిన కారును అతికష్టం మీద బయటకు తీశారు. ఆ తర్వాత మృతదేహాలను కారులో నుంచి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ఆస్పత్రికి తరలించారు. నవీన్ రాజా విజయవాడలోని శ్రీ చైతన్య కాలేజీలో పని చేస్తున్నట్లు సమాచారం.

# సూర్యాపేటలో ఘోర ప్రమాదం కంటైనర్ కిందకు దూసుకెళ్లిన కారు

**సూర్యాపేట, నేటిధాత్రి:**
సూర్యాపేట జిల్లాలో ఘరో రోడ్డు ప్రమాదం జరిగింది. మునగాల మండలం ముకుందాపురం వద్ద ఆగివున్న లారీ కిందకు ఓ కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గురైన కారు నంబర్ %ూ 04 6894. కారులో ప్రయాణిస్తున్న



వారు నిద్ర మత్తులో ఉండడమే ప్రమాదానికి కారణమని పోలీసులు భావిస్తున్నారు.

# 14 ఏండ్ల బాలికకు సుప్రీంలో ఊరట 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతి

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
గర్భవిచ్ఛిత్తిపై సుప్రీంకోర్టు అసాధారణ తీర్పు ఇచ్చింది. అత్యాచారానికి గురై గర్భం దాల్చిన ఓ 14 ఏండ్ల బాలికకు సుప్రీంకోర్టు ఊరట కల్పించింది. దాదాపు 30 వారాల ఆమె గర్భాన్ని వైద్యపరంగా విచ్ఛిత్తి చేసుకునేందుకు అత్యున్నత న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మహారాష్టకు చెందిన ఓ 14 ఏండ్ల బాలిక లైంగికదాడికి గురై గర్భం దాల్చింది. కూతురు గర్భం దాల్చిందన్న విషయం తల్లికి తెలియడంతో, ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించారు. తన బిడ్డ 28 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని ఏప్రిల్ మొదటి వారంలో పిటిషన్ దాఖలు చేశారు. బాంబే హైకోర్టు విచారణ జరిపి అబార్షన్‌కు నిరాకరించింది. దీంతో బాలిక తల్లి దాఖలు చేసిన పిటిషన్‌ను ఏప్రిల్ 4న కోర్టు కొట్టేసింది. బాంబే హైకోర్టు తీర్పుపై బాధితురాలి తల్లి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు.. ముంబైలోని సియాన్ ఆస్పత్రి మెడికల్ బోర్డును నివేదిక కోరింది. గర్భవిచ్ఛిత్తిపై తీసుకునే నిర్ణయం వల్ల బాలిక శారీరక, మానసిక పరిస్థితి ఎలా ఉండనుందో



చెప్పాలని కోర్టు కోరింది. ఈ సమయంలో అబార్షన్ చేస్తే కొంత ప్రమాదం ఉన్నప్పటికీ, కాన్పు తర్వాత ఎదురయ్యే ముప్పుతో పోలిస్తే ఇది ఎక్కువ కాదు. ఈ గర్భాన్ని కొనసాగించడం వల్ల బాలికపై శారీరకంగా, మానసికంగా ప్రతికూల ప్రభావం పడుతుందని మెడికల్ బోర్డు తన నివేదికలో తెలిపింది ఈ నివేదికను పరిశీలించిన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం బాలిక 30 వారాల గర్భవిచ్ఛిత్తికి అనుమతించింది. ఈ కేసులో బాధిత బాలికకు సంపూర్ణ న్యాయం అందించేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న విస్తృత అధికారాలతో ఈ తీర్పు వెలువరిస్తున్నట్లు కోర్టు తెలిపింది. ఆ బాలికకు తక్షణమే వైద్యపరంగా అబార్షన్ చేయాలని సియాన్ ఆస్పత్రి డీన్‌ను కోర్టు ఆదేశించింది. మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం.. వివాహిత మహిళలు, ప్రత్యేక అవసరాలున్న వారు, అత్యాచార బాధితులు 24 వారాల వరకు తమ గర్భాన్ని వైద్యుల సూచనల మేరకు అబార్షన్ చేసుకునేందుకు అనుమతి ఉంది. 24 వారాలు దాటితో కోర్టు అనుమతి తప్పనిసరి.

ఆరోగ్య ధాత్రి
మంగళవారం

# ఏది మంచి? ఏది చెడు?

పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.



**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం– నోటి దుర్వాసన
మలబద్ధకం
వాంతులు
తలనొప్పిజి
పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉపయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ
గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ
తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది
శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం
గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ
క్యాలరీలు కొవ్వుగా మారతాయి
అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

# నీటిని ఇక తినొచ్చు..

# ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్థం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

# ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెస్ట్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

# ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

## చలికాలంలో ఈ ఆహారంతో

# ఆరోగ్యం పదిలం



చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్ధాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!



మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది. విటమిన్– బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

# ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్ధకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్బూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.




# సినిమా చూశాక బాధ అనిపించింది



మాజీ ప్రపంచసుందరి మానుషి చిల్లర్ తన తాజా చిత్రం 'బడే మియా చోటే మియా' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నది. ఇందులో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'కొన్ని పరిస్థితులు గొప్ప అకాశాలను కూడా వదులుకునేలా చేస్తాయి. నిజానికి సందీప్‌రెడ్డి వంగా 'కబీర్‌సింగ్'లో నేనే చేయాలి. అప్పుడు నేను మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకొని ఫెస్టివల్ మూడ్‌లో ఉన్నాను. ఆ సమయంలో 'కబీర్‌సింగ్' కాల్ వచ్చింది. పూర్తి వివరాలు తెలుసుకోకుండానే 'నో' చెప్పేశాను. ఆ తర్వాత తెలిసింది. అది షాహిద్‌కపూర్ సినిమా అని. చాలా బాధ పడ్డాను. సినిమా చూశాక ఇంకా బాధ అనిపించింది. సందీప్‌రెడ్డి వంగా గ్రేట్ డైరెక్టర్. ఆయన అభిమానిని అయిపోయాను. సందీప్ సినిమాలో చాన్స్ వస్తే మాత్రం వదులుకోను.' అంటూ చెప్పుకొచ్చింది మానుషి. ఇంకా చెబుతూ ' 'యామిమల్' ఎక్సలెంట్ మూవీ. అందులో రష్మిక చేసిన గీతాంజలి కేరక్టర్ నన్ను కొన్ని రోజులపాటు హంట్ చేసింది. ఆ పాత్రను సందీప్ అద్భుతంగా డిజైన్ చేశారు. కుటుంబంలో కలతలు వచ్చినప్పుడు గీతాంజలి ధైర్యంగా నిలబడిన తీరు సూపర్. రష్మికలోని గొప్ప నటిని ఆవిష్కరించిన సినిమా 'యానిమల్'. కెరీర్‌లో అలాంటి పాత్రలు చేయాలని ఉంది' అంటూ తన కోరికను వ్యక్తం చేసింది మానుషి చిల్లర్.

# సింగరేణి కార్మికులపై 'జార్జ్ రెడ్డి' దర్శకుడి కొత్త చిత్రం




బొగ్గు గనుల్లో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల జీవిత చరిత్ర ఆధారంగా ఓ సినిమా రాబోతుంది. 'జార్జిరెడ్డి' సినిమాతో హిట్ అందుకున్న దర్శకుడు జీవన్‌రెడ్డి. ఇప్పుడు ఆయన కథను అందిస్తున్న తాజా చిత్రం 'సింగరేణి జంగ్ సైరన్'. ఈ సినిమాకు వివేక్ ఇనుగుర్తి దర్శకత్వం వహించనుండగా.. ధూమ్ర వారాహి బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ రివీల్ చేశారు. 1999లో సింగరేణిలో జరిగిన ఒక యదార్ధ సంఘటన ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు తెలిపాడు. ఈ సినిమాకు సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని త్వరలోనే షూటింగ్ ప్రారంభిస్తామని చిత్రయూనిట్ తెలిపింది. మరిన్ని వివరాలను మేడే రోజున వెల్లడించనుండగా. ఈ చిత్రానికి సంగీతం: సురేశ్ బొబ్బిలి. సినిమాటోగ్రఫీ: రాఖీ వన మాలి, ఎడిటర్: హరీష్ మధురెడ్డి.

# భిన్న మనస్తత్వాల ప్రయాణం



అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రధాన పాత్రలుగా రూపొందిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. శివ పాలడుగు దర్శకుడు. హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మాతలు. ఈ చిత్రం టీజర్‌ని శనివారం విడుదల చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ ఈవెంట్‌కి దర్శకుడు అజయ్ భూపతి అతిథిగా హాజరై యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. ఇది సినిమాగా అనిపించే జీవితమని, కథే ఇందులో హీరో అని, తాము పాత్రలం మాత్రమేనని అజయ్‌ఘోష్ అన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు కనెక్టయ్యే సినిమా ఇదని, భిన్న మనస్తత్వాలున్న ఇద్దరి ప్రయాణమే ఈ సినిమా కథ అని చాందినీ చౌదరి చెప్పారు. సహకరించిన నిర్మాతలకు దర్శకుడు శివ పాలడుగు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా నిర్మాతతో పాటు, యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు.

# హైదరాబాద్‌లో గేమ్‌చేంజర్ హంగామా

రాజకీయం, నమ్మకద్రోహం, అనుబంధం, సామాజికస్పృహ.. ఈ నాలుగింటితో మిళితమైన పొలిటికల్ థ్రిల్లర్ 'గేమ్‌చేంజర్'. దర్శకుడు ఎస్.శంకర్ తెరకెక్కించిన జెంటిల్‌మేన్, భారతీయుడు, ఒకేఒక్కడు, అపరిచితుడు చిత్రాల్లో ఉండే సామాజిక చైతన్యం ఇందులో కూడా ఉంటుందని తెలుస్తున్నది. రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో అంజలి, కైరా అద్వానీ కథానాయికలు.



శ్రీకాంత్ ఇందులో కీలకపాత్ర పోషిస్తున్నారు. సోమవారం నుండి ఈ సినిమా చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో మొదలుకానున్నట్టు సమాచారం. రామ్‌చరణ్, ఎస్‌జే సూర్య, నవీన్‌చంద్రలతో పాటు మరికొందరు ఈ షెడ్యూల్‌లో భాగం కానున్నట్టు తెలుస్తున్నది. కథానుగుణంగా కీలకమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో తెరకెక్కించనున్నారు శంకర్. భారీ అంచనాలున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో విడుదల కానుంది. సునీల్, సముద్రఖని ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: తమన్.

# కాజల్ అగర్వాల్ సత్యభామ రిలీజ్ టైం ఫిక్స్

సత్యభామ 60గా వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే టైటిల్ గ్లింప్స్ వీడియో లాంచ్ చేయగా.. నెట్టింట చక్కర్లు కొడుతోంది.క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సుమన్ చిక్కాలా దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా సత్యభామ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు మేకర్స్. స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తున్న విజువల్స్‌తో విడుదల తేదీని ప్రకటించారు. మే 17న సినిమాను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కొన్ని రోజుల క్రితం సత్యభామలో కాజల్ అగర్వాల్, నవీన్‌చంద్ర మధ్య వచ్చే పలు సన్నివేశాలను చిత్రీకరించారని సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు దర్శనమిచ్చాయని తెలిసిందే.

ఈ మూవీని శశి కిరణ్ టిక్కా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ భయంతో పరిచయం లేని పోలీసాఫీసర్ సత్యభామగా కనిపించబోతున్నట్టు గ్లింప్స్, టీజర్‌తో ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. కాజల్ అగర్వాల్ ప్రస్తుతం శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో వస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హిందీలో ఉమ చిత్రంలో నటిస్తోంది.



# 'టైగర్'తో నా కల నెరవేరింది

ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీం హాట్‌స్టార్‌లో 'టైగర్' అనే సరికొత్త డాక్యుమెంటరీ విడుదలైన విషయం తెలిసిందే. నేటి నుంచి ఈ డాక్యుమెంటరీ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ డాక్యుమెంటరీలో అంబా అనే ఆడపులి పాత్రకు తన గొంతు అరువిచ్చింది మాజీ ప్రపంచ సుందరి బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రాఅడవి నేపథ్యంగా సాగిన ఈ సినిమాకు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ప్రియాంక తాజాగా స్పందించింది. 'ప్రకృతికి సంబంధించిన సినిమాలకు నేను పెద్ద అభిమానిని. ఇండియా నుంచి వస్తున్న టైగర్‌కు నా గొంతుతో ప్రేక్షకులకు దగ్గరవ్వడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా. అంబ అనే పులి తన పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకునే ఇతివృత్తంతో సాగిన 'టైగర్' సినిమా ప్రస్థానం ఎనిమిదేండ్లకు పైగానే సాగింది. ఓ నటిగా ఆడియో విజువల్ మాధ్యమానికి అలవాటు పడ్డా. ఇప్పుడు కేవలం నా వాయిస్‌తోనే భావోద్వేగాలను పండించగలగాలి. తొలిసారి ఓ సరికొత్త పాత్రతో ప్రేక్షకుల ముందుకు వచ్చాను. నా వాయిస్‌ను జంతువులకు అందించాలనే కోరిక 'టైగర్'తో నెరవేరింది. ఈ చిత్రం అడవిని వీక్షకుల కండ్లముందు ఉంచుతుంది.' అంటూ చెప్పుకొచ్చింది.

# ఎవరీ అవధూత?





'కల్కి 2898 ఏడీ' ఏ తరహా సినిమా? ఇందులో ప్రభాస్, కమల్‌హాసన్, అమితాబ్‌ల పాత్రలు ఏంటి? సినిమా మొదలైన నాటి నుంచి నేటి వరకూ ఈ ప్రశ్నలు వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సోషల్ మీడియాలో అయితే ఈ సినిమా కథ గురించి ఎవరికి తోచింది వాళ్లు రాసుకుంటూ ఉన్నారు. నిజానికి దర్శకుడు నాగశ్విన్ ప్రేక్షకుల ఊహలకు అందని స్థాయిలో ఈ కథను రాసుకున్నాడని సమాచారం. ప్రభాస్, వైజయంతీ మూవీస్ కెరీర్‌లోనే అత్యంత గ్రాండియర్‌గా ఉండే సినిమా 'కల్కి 2898 ఏడీ' అని ఫిల్మ్‌నగర్ టాక్. ఇది శ్రీమద్భాగవతం చెప్పిన భవిష్యత్ పురాణానికి దృశ్యరూపం అని సమాచారం. కథానుగుణంగా ఇందులో అమితాబ్ వయసు వేల సంవత్సరాలు ఉంటుందని తెలుస్తున్నది. అందుకు తగ్గట్టుగానే, మాసిన వస్త్రాలతో, నిర్జీవమైన శరీరంతో%% వేల సంవత్సరాల భువన వైభవాలకూ, క్షామాలకూ సాక్షిగా కనిపిస్తాడట అమితాబ్. ఆదివారం విడుదలైన గ్లింప్స్ అందుకు అద్దం పట్టింది. ఇందులో ఆయన కారణజన్ముడిగా దర్శనమిచ్చాడు. ఓ క్షణకాలంపాటు యంగ్ అమితాబ్ ఈ గ్లింప్స్‌లో సాక్షాత్కరించడం విశేషం. ఈ గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయని చెప్పక తప్పదు.

# క్రీడాధాత్రి

23-04-2024 మంగళవారం

# టీ20 ప్రపంచకప్ టీమ్ నుంచి దినేశ్ కార్తీక్ ఔట్!



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) వెటరన్ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకున్నాడు. కెరీర్ చివరి దశలో ఉన్న దినేశ్ కార్తీక్.. ఐపీఎల్ 2024 సీజన్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగుతున్నాడు. తనదైన హిట్టింగ్‌తో ఆర్‌సీబీకి మంచి ఫినిషర్‌గా మారాడు. నిలకడగా రాణిస్తూ.. టీ20 ప్రపంచకప్ జట్టు రేసులో నిలిచాడు.

అసాధారణ ప్రదర్శనతో అతను సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ సైతం దినేశ్ కార్తీక్‌ను ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్)తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో దినేశ్ కార్తీక్ ఘోర తప్పిదం చేశాడు. అతను చేసిన ఈ మిస్టేక్ ఆర్‌సీబీ విజయవకాశాలను దెబ్బతీయడంతో పాటు వరల్డ్ కప్ రేసు నుంచి తప్పుకునేలా చేసింది.

ఆర్‌సీబీ విజయానికి 12 బంతుల్లో 31 పరుగులు కావాల్సిన సమయంలో దినేశ్ కార్తీక్ బ్లండర్ మిస్టేక్ చేశాడు. 19వ ఓవర్‌లో దినేశ్ కార్తీక్ ఓ సిక్సర్, బౌండరీ బాదాడు. కానీ ఆ తర్వాతి మూడు బంతులను డాట్ చేయడంతో ఔటయ్యాడు. సింగిల్ తీసే ప్రయత్నం కూడా చేయలేదు.

ఆఖరి ఓవర్‌లో ఆర్‌సీబీ విజయానికి 21 పరుగులు అవసరమవ్వగా.. కర్ణ్ శర్మ మూడు సిక్స్‌లు బాది ఆశలు రేకెత్తించాడు. కానీ 2 బంతుల్లో 3 పరుగులు చేయాల్సిన స్థితిలో అతను ఔటవ్వడంతో కేకేఆర్ ఒక్క పరుగుతో గెలిచింది. దాంతో దినేశ్ కార్తీక్ సింగిల్ తీసి కర్ణ్ శర్మకు బ్యాటింగ్ ఇచ్చి ఉంటే ఫలితం మరోలా ఉండేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఈ క్రమంలోనే దినేశ్ కార్తీక్‌పై విమర్శల వర్షం కురుస్తోంది. పరిస్థితులకు తగ్గట్లు ఆడలేని దినేశ్ కార్తీక్‌ను టీ20 ప్రపంచకప్ జట్టును ఎంపిక చేయకపోవడమే ఉత్తమమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏది ఏమైనా కేకేఆర్‌పై ఆర్‌సీబీని దినేశ్ కార్తీక్ గెలిపించి ఉంటే అతన్ని ప్రపంచకప్ జట్టులోకి తీసుకునే అవకాశాలు మెరుగయ్యేవి.

ఈ సీజన్‌లో 8 మ్యాచ్‌లు ఆడిన ఆర్‌సీబీ ఏడింటిలో ఓడి ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంది. టోర్నీలో మిగిలిన 6 మ్యాచ్‌లకు ఆరు గెలిచినా ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ చేరే అవకాశం లేదు.



## క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో భారతీయుడి సత్తా..



టొరంటోలో జరిగిన క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన 17 ఏళ్ల గ్రాండ్‌మాస్టర్ డి గుకేశ్ విజయం సాధించి చరిత్ర సృష్టించాడు. ప్రపంచ టైటిల్ కోసం సవాలు విసిరిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పుడు ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో తలపడనున్నాడు. గుకేశ్ కంటే ముందు 1984లో రష్యా ఆటగాడు గ్యారీ కాస్పరోవ్ ఈ టోర్నమెంట్‌ను 22 ఏళ్ల అతి పిన్న వయసులో గెలుచుకున్నాడు. ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం గుకేశ్ చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో పోరాడనున్నాడు. అయితే ఈ మ్యాచ్ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందనేది మాత్రం ప్రకటించలేదు. టోర్నీలో గుకేశ్14కి 9 పాయింట్లు సాధించి టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. టోర్నీలో తన చివరి మ్యాచ్‌లో అమెరికాకు చెందిన హికారు నకమురాతో డ్రా ఆడాడు. దీంతో అతని మార్కులు 8.5 నుంచి 9కి పెరిగాయి. అదే సమయంలో, అతను ఫ్రాన్స్‌కు చెందిన ఫిరోజా అలిరెజాను ఓడించడం ద్వారా తన పాయింట్లను 8.5కి పెంచుకున్నాడు. అలీరెజా ఓటమితో, గుకేష్ టోర్నమెంట్‌లో నెపోమ్నియాచి, నకమురా, అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాపై హాఫ్ పాయింట్ ఆధిక్యం సాధించాడు.

### రెండో భారతీయుడిగా రికార్డ్..

ఈ టోర్నీ గెలిచిన రెండో భారతీయుడు గుకేశ్ రికార్డ్ నెలకొల్పాడు. అతనికి ముందు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ 2014లో ఈ టోర్నీని గెలుచుకున్నాడు. అప్పుడు అతని వయస్సు 45 సంవత్సరాలు. విజయం అనంతరం గుకేశ్ మాట్లాడుతూ.. 'నేను చాలా సంతోషంగా ఉన్నాను. నేను ఆ ఉత్తేజకరమైన గేమ్‌ను చూస్తున్నాను (ఫ్యాబియో కరువానా, ఐయోన్ నెపోమ్నియాచ్చి మధ్య), అప్పుడు నేను నా సహోద్యోగి (గ్రిగరీ గజెవ్‌స్కీ)తో కలిసి నడకకు వెళ్లానంటూ చెప్పుకొచ్చాడు. అది సహాయపడిందని నేను భావిస్తున్నాను అంటూ తెలిపాడు.

# కొండలు, గుట్టలు ఎక్కితిరి.. న్యూజిలాండ్ బీ టీమ్ చేతిలో ఓడితిరి..



**న్యూజిలాండ్ బీ టీమ్ చేతిలో ఓడితిరి.. న్యూజిలాండ్ చేతిలో ఓడిన పాకిస్థాన్ సోషల్ మీడియాలో నెటిజన్ల ట్రోలింగ్స్ ఆర్మీ ట్రైనింగ్ ఇదేనా అంటూ ఎద్దేవా**



ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 మ్యాచులు జోరుగా సాగుతున్నాయి. ఐపీఎల్ కోసం ఏకంగా అంతర్జాతీయ క్రికెట్ సైతం స్తంభించిపోయింది. ఐపీఎల్ జరిగే సమయంలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, శ్రీలంక, దక్షిణాఫ్రికా వంటి ప్రధాన దేశాలే తమ అంతర్జాతీయ మ్యాచులకు విరామం ఇచ్చాయి. ఐపీఎల్‌కు ఉన్న క్రేజ్ అలాంటిది మరి. ఇందుకు బీసీసీఐ కూడా ఆయా దేశాల క్రికెట్ బోర్డులను ఒప్పించింది. అన్ని దేశాల్లోని టాప్ ఆటగాళ్లను లీగ్‌లో భాగం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకుంది.

ఐపీఎల్ 2024 జరుగుతున్న సమయంలోనే అంతర్జాతీయంగా ఓ సిరీస్ జరుగుతోంది. అదే పాకిస్థాన్-న్యూజిలాండ్ టీ20 సిరీస్. దీనిపై నెట్టింట మీమ్స్ తెగ వైరల్ అవుతున్నాయి. ఐపీఎల్‌లో అమ్ముడుపోని ఆటగాళ్లతో కూడిన న్యూజిలాండ్, ఐపీఎల్ బహిష్కరించిన పాకిస్థాన్ జట్ల మధ్య ఈ మ్యాచ్ జరుగుతోందంటూ నెటిజన్లు హేళన చేస్తున్నారు. వాస్తవానికి కూడా న్యూజిలాండ్ టీమ్.. బీ టీమ్ మాదిరగానే ఉంది. ప్రధాన ప్లేయర్లంతా ఐపీఎల్‌లో బిజీగా ఉండటంతో ప్రధానమైన 16 మంది ప్లేయర్లు లేకుండా న్యూజిలాండ్ జట్టు.. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లింది.

కేన్ విలియమ్సన్, ట్రెంట్ బౌల్ట్, డెవాన్ కాన్వే, టిమ్ సౌథీ, లూకీ ఫెర్గుసన్, ప్యాట్ హెన్రీ, డేరిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, శాంట్నర్ వంటి న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్లు ఐపీఎల్ ఆడుతున్నారు. ఈ పరిస్థితుల్లోనూ న్యూజిలాండ్ జట్టు పాకిస్థాన్‌ను సొంతగడ్డపై ఓడించడం చర్చనీయాంశంగా మారింది. మీమర్స్‌కు బోలెడు స్టఫ్‌ను తెచ్చిపెట్టిం

టీ20 సిరీస్‌లో భాగంగా ఆదివారం రావల్పిండీ వేదికగా పాకిస్థాన్-న్యూజిలాండ్ జట్ల మధ్య మూడో మ్యాచ్ జరిగింది. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దవగా.. రెండో మ్యాచులో పాకిస్థాన్ గెలుపొందింది. మూడో మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. కెప్టెన్ బాబర్ ఆజమ్ (37), షాదాబ్ ఖాన్ (40) పరుగులు చేశారు. అనంతరం ఛేజింగ్‌కు దిగిన కివీస్.. మరో 10 బంతులు మిగిలి ఉండగానే మ్యాచును ముగించింది. మార్క్ చాప్‌మన్ 42 బంతుల్లో 87 రన్స్ చేసి.. జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. షాహీన్ అఫ్రిదీ, నసీమ్ షా, షాదాబ్ ఖాన్‌లతో కూడిన పాకిస్థాన్.. ప్రధాన పేస్ దళం న్యూజిలాండ్ బీ టీమ్‌ను అడ్డుకోలేకపోయింది. దీంతో 5 మ్యాచుల సిరీస్ మూడు మ్యాచులు ముగిసే సరికి 1-1తో సమమైంది.

# బాయ్‌ఫ్రెండ్‌తో పెండ్లి..

## ఇంగ్లండ్ స్టార్ క్రికెటర్ ఫొటోలు వైరల్





ఇంగ్లండ్ మహిళా క్రికెటర్ టమ్మీ బ్యూమంట్ పెండ్లి చేసుకుంది. డబుల్ సెంచరీతో చరిత్ర సృష్టించిన టమ్మీ సోమవారం మూడు ముళ్ల బంధంలోకి అడుగుపెట్టింది. ప్రియుడు కల్లమ్ డావేను మనువాడింది. కుటుంబసభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో బ్యూమంట్, డావేలు ఒక్కటయ్యారు.

వీళ్ల పెండ్లికి ఇంగ్లండ్ స్టార్లు డాని వ్యాట్, కేట్ క్రాస్, అలెక్స్ హర్ట్లే, సారాహ్ గ్లెన్ తదితరులు హాజరయ్యారు. బ్యూమంట్ తమ కల్యాణ వేడుక ఫొటోలను ఎక్స్ ఖాతాలో పెట్టింది. 'నా సోల్‌మేట్‌ను నిన్న పెండ్లి చేసుకున్నా. మా వివాహం జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మీ అందరికీ కృతజ్ఞతలు' అని బ్యూమంట్ రాసుకొచ్చింది. ప్రస్తుతం బ్యూమంట్, కల్లమ్ పెండ్లి ఫొటోలు ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాయి.

# ఇద్దరు కేప్టెన్లకూ భారీగా వాత పెట్టారు..!!





ఐపీఎల్ 2024 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ మళ్లీ ఓడిపోయాయి. తమ ప్రత్యర్థుల చేతుల్లో మట్టికరిచాయి. ఈ వరుస ఓటముల తరువాత ప్లేఆఫ్స్ చేరుకునే అవకాశాలను దాదాపుగా కోల్పోయినట్టయింది ఈ రెండు జట్లకూ. ఆదివారం మధ్యాహ్నం కోల్‌కత నైట్‌రైడర్స్‌పై జరిగిన మ్యాచ్‌లో ఒక పరుగు తేడాతో ఓడిపోయింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన నైట్ రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో ఆరు వికెట్ల నష్టానికి 226 పరుగులు చేసింది. అనంతరం ఈ టార్గెట్‌ను ఛేదించడానికి చిట్టచివరి వరకూ పోరాడింది ఆర్సీబీ. 20 ఓవర్లల్లో 221 పరుగుల వద్ద ఆలౌట్ అయింది.

రాత్రి జరిగిన మరో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో మూడు వికెట్ల తేడాతో పరాజయం పాలైంది పంజాబ్ కింగ్స్. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లల్లో 142 పరుగులకు ఆలౌట్ అయింది. 21 బంతుల్లో 35 పరుగులు చేసిన ప్రభ్‌సిమ్రాన్ సింగ్ ఒక్కడే టాప్ స్కోరర్.

ఈ స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో గుజరాత్ టైటాన్స్ కూడా తడబడింది. చివరి ఓవర్ వరకూ మ్యాచ్‌ను తీసుకెళ్లాల్సి వచ్చింది. పైగా ఏడు వికెట్లను కోల్పోయింది కూడా. 19.1 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 146 పరుగులతో విజయాన్ని అందుకుంది. శుభ్‌మన్ గిల్- 35, సాయి సుదర్శన్- 31, రాహుల్ తెవాతియా- 36 పరుగులతో జట్టును ఆదుకున్నారు.

ఈ రెండు మ్యాచ్‌లల్లో కూడా ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన చోటు చేసుకుంది. ఫలితంగా రాయల్ ఛాలెంజర్స్ కేప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్, పంజాబ్ కింగ్స్ సారథి సామ్ కుర్రన్‌కు భారీగా జరిమానా విధించారు. డుప్లెసిస్‌కు 12 లక్షల రూపాయల ఫైన్ పడింది. సామ్ కుర్రన్‌కు చెల్లించే మ్యాచ్ ఫీజులో 50 శాతం వరకు కోత పడింది.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

➢సీనియర్ నాయకులు గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్), ఎం. భీమ్ రావు సీఎం సమక్షంలో చేరిక



**కూకట్పల్లి, నేటిధాత్రి :**
కూకట్ పల్లి చెందిన పలువురు నాయ కులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.గ తంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన ఈ నేతలు కొంతకా లంగా స్తబ్దతగా ఉన్నా రు.అయిత ఎమ్మెల్సీ మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి భర్త పట్నం మహేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అంగీకరించారు.ఇందులో భాగంగా గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్),మొద లుగు భీమ్రావు,తులసి వర్ధన్ రావు,రామాంజన్ రెడ్డి,కొమ్ము బాబు,జాన్ తదితరులకు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని,కూకట్ పల్లికి చెందిన పలు వురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరినం దుకు వారిని అభినందించారు.దేశాలు మాట్లాడుతూ పట్నం మహేంద్రరెడ్డికి ఎమ్మెల్సీ,కూకట్పల్లి ఇన్చార్జి అయిన బండి రమేష్కి,కూకట్పల్లి కోఆర్డినేటర్ వినయ్ రెడ్డికి కూకట్పల్లి మాజీ అధ్య క్షులు శేరి సతీష్ రెడ్డికి,కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పేరుపేరునా వీరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ముత్యం ప్రవీణ్



**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
మెదక్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి జరగబోయే ఎంపీ ఎలక్షన్లో భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ముత్యం ప్రవీణ్ దీమా వ్యక్తం చేశారు. బి ఆర్ఎస్ ప్రభుత్వ ఆయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన పథకాలను చూసి ప్రజలు తప్పకుండా కారు గుర్తుకు ఓటేసి మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని బారి మెజారిటీతో గెలిపిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతుబంధు, రైతు బీమా , పలు పథకాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. మెదక్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ముత్యం ప్రవీణ్ కుమార్ అన్నారు.

## ఘనంగా షిరిడీ సాయిబాబా దేవాలయ 24వ వార్షికోత్సవం



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ ప్రాంతంలో గల షిరిడి సాయిబా బా దేవాలయపు 24వ వార్షిక బ్రహ్మో త్సవ కార్యక్రమాన్ని సోమవారం ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు గట్టు సుభాష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. సాయిబాబా విగ్రహానికి పూజ నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఆలయ ప్రాంగణంలో సాయినా థుడికి ప్రత్యేక అభిషేకము, హోమము, తీర్థప్రసాదాలు సాయినాథుడికి హారతు లు, భక్త బృందం భజన కార్యక్రమం, పల్లకి సేవ వంటి కార్యక్రమాలు ఘనం గా నిర్వహించినట్లు ప్రధాన అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గట్టు సుభాష్ శర్మ మాట్లాడుతూ... దేవాలయపు 24 సంవత్సరాల వార్షిక మహోత్సవ కార్యక్రమాన్ని శాస్త్ర యుక్తంగా షిరిడి సాయి నాధుడికి సమస్త భక్తుల సహకారంతో సాయిబాబా కు అనేక రకమైనటువంటి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. సాయినాధుడి మహిమతో దేవాలయం బ్రహ్మాండంగా ప్రతి సంవత్సరం అన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని,భక్తులు సాయి బాబా పట్ల భక్తి శ్రద్ధ వహించి దేవాలయ అభివృద్ధికి పాల్పడుతున్నారని అన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ సెక్రటరీగా కనగర్తి గ్రామ వాసి



**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:**
పెద్దపల్లి జిల్లాలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో లోక సభ ఎన్నికలో అనుసరించాల్సిన విధానాలను, అంబేద్కర్ ప్రవేశ పెట్టిన రాజ్యాంగ చట్టానికి లోబడి అనుసరించాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది అలాగే ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా వర్కింగ్ సెక్రటరీగా ఓదెల మండలం కనగర్తి గ్రామా వాసి అంబాల కుమార స్వామి (కుమార్) నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి. బాపయ్య పెద్దపల్లి అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా అడ్వైసర్ కోటగిరి పాపయ్య నియామక పత్రం అదించారు ఇందులో కార్యవర్గ సభ్యులైన సదయ్య, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని మారుస్తానన్న పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య.



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో సోమవారం రోజున అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతు 16 డిగ్రీలు పూర్తి చేసి 16 డిగ్రీ పట్టాలు పొందిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని తెలిపారు. ఆ భారత రాజ్యాంగం ఆమోదం పొంది అమల్లోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనను కొనసాగిస్తున్నాయని చెప్పారు. ఈ భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగులు పాఠశాలలో మరియు వార్డు సభ్యు లు మొదలు కొని రాష్ట్రపతి వరకు రిజర్వేషన్ల ద్వారా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు ఈ రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్క కార్యక్రమం కొనసాగుతోందని అన్నారు. ఈ రాజ్యాంగమే భారత దేశానికి దిక్సూచి అని తెలిపారు. మనకు రాజ్యాంగమే లేకపోతే అనేక ఇబ్బందులు పడేవారమని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం ఈ రాజ్యాంగం ద్వారా జరుగుతుందని తెలిపారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి 400ల సీట్లు వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామనడం సరియైనది కాదని అన్నారు. ఈ రాజ్యాంగం ప్రకారమే 75 సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనను కొనసాగించిందన్నారు ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుస్తే రాజ్యాంగాన్ని మారుస్తామనడం సిగ్గు చేటన్నారు భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు తో బడుగు బలహీన వర్గాలందరు ఏకమై ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యాదర్శి గుర్రపు రాజేందర్ జిల్లా సాంస్కృతిక కార్యాదర్శి జన్నే యుగేందర్ మండల ప్రధాన కార్యదర్శి మ్యాదారి సునీల్ ఉపాధ్యక్షుడు కట్కూరి శ్రీనివాస్ నాయకులు పుల్ల ప్రతాప్ గురుకుంట్ల కిరణ్ గడ్డం సదానందం ఆరెపెల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన మోకుదెబ్బ నాయకులు



**నర్సంపేట, నేటిధాత్రి :**
గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెపు సమ్మక్క-వెంకట నారాయణ గౌడ్ ల పుత్రుడు చందన -వంశీగౌడ్ ల వివాహ విందుకార్యక్రమం సోమవారం ఖానాపురం మండలం అశోకనగర్ గ్రామంలో జరిగింది.కాగా మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట పంజాల వెంకట్, నాగెల్లి శివ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి రమేష్ గెలుపుకై ఇంటింటి ప్రచారం



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని సుభాష్ కాలనీ 17వవార్డులో బిజెపి పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని ప్రచారం నిర్వహించిన ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికా రంలోకి రావడానికి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు పార్లమె ంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపం బయట పడుతుంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేసీఆర్ మీద నమ్మకం లేక ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు కాంగ్రెస్ బీఆర్ఎస్ కేవలం ఓట్ల కోసం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ప్రజల కు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యాయరు ప్రజలు ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో తాండ్ర హరీష్ చెటగొప్పుల అర్జున్ సిల్వర్ కార్తిక్ గట్ట శ్రీనివాస్ ఆవుల సంతోష్ బొట్టే రాజేష్ శ్రీకాంత్ వేణు శ్రీధర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో ప్రారంభమైన చిన్న జయంతి ఉత్సవాలు



**జగిత్యాల జిల్లా, నేటిధాత్రి :** జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో చిన్న జయంతి ఉత్సవాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. 3 రోజుల పాటు జరిగే ఈ వేడుకలకు తెలంగాణ తోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, చతిస్గఢ్ రాష్ట్రాల నుండి దాదాపు 3 లక్షలకు పైగా దీక్షాపరులు, సాధారణ భక్తులు అంజన్న దర్శనానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో స్వామివారి దర్శనానికి క్యూ లైన్ లలో వేచి వున్నారు.

# కల్తీ కల్లు విక్రయం..?

➢కాళ్లు చేతులు గుంజులు... వివిధ గ్రామాల ప్రజల ఆరోపణలు
➢మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు



**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
కొల్చారం మండలం వ్యాప్తంగా పలు గ్రామాల్లో కల్తీకల్లు జోరుగా సాగుతుం దని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపి స్తున్నారు ఎక్సైజ్ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. కల్తీ కళ్ళకు యువత బానిసగా మారి రోడ్డు ప్రమాదాలు గురవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అయినా ఎక్సై జ్ అధికారులు మాత్రం ఇంత జరుగు తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. కల్తీ కళ్ళను అరికట్టి ఎక్సైజ్ అధికారులు నామమాత్రంగా కళ్ళు శాంపిల్ సేకరి ంచడం తదనంతరం చర్యలు చేపట్టక పోవడం? అదేవిధంగా ఇంత జరుగుతు న్న కల్తీకల్లును హరి కట్టకపోవడం సందేహం ప్రజల్లో కలుగుతుంది. ఇంత పెద్ద మొత్తంలో పెరుగుతున్న ధరలు తక్కువ ధరకు మత్తు, గంజాయి, క్లోరో ఫామ్ లాంటి మత్తు పదార్థం కలుపు తున్నారని సందేహం లేకపోలేదు, తక్కువ ధరకు కళ్ళు దొరుకుతుందని మందుబాబులు ప్రభుత్వ వైన్స్ దుకాణాలకు బదులు, కళ్ళు దుకాణాలను ఎంచు కుంటున్నారు. కుత్రిమ కల్తీకల్లు ద్వారా అనారోగ్యంతో పాటు వ్యాస నరుపలుగా, బానిసత్వానికి లోనే, సైకో లు గా మారుతున్న యువత, ప్రకృతి ప్రసాదించే ఈత లేదా తాటికల్లు బదులు, కల్తీ బాబులు వ్యాపారంగా మార్చుకున్నారు. మత్తుకు బానిస అయిన వారిని అదుపు చేసుకొని వ్యాపారాన్ని బహిరంగ విచ్చలవిడిగా కళ్ళు సీసాలలో కల్తీకల్లు అమ్ముకుంటూ ప్రజలకు హాని చేసే ప్లాస్టిక్ కవర్ల తో విచ్చలవిడిగా కళ్ళు ప్యాకెట్లో అమ్ముతున్నారు. ఇప్పటికైనా కల్తీ కల్లును అరికట్టాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారుల పై ఉందని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఎక్సైజ్ అధికారులు ఎంతవరకు కల్తీ కల్లును హరి కడతారో వేచి చూడాలి మరి.

## కలెక్టర్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన అక్షయ తల్లిదండ్రులు



**భూపాలపల్లి, నేటిధాత్రి :**
చిన్నారి అక్షయ తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాకు కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్ కు చెందిన కాజిపేట నరేష్, సుమలత దంపతుల కుమార్తె అక్షయ (7)గత సంవత్సరం దీపావళి వేడుకలు లో ప్రమాద వశాత్తూ గాయపడడంతో మంచానికే పరిమితమైంది. ఆపన్నహ స్తం కోసం ఎదురుచూస్తున్న అక్షయ గురించి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలు సుకొని చిన్నారి వైద్య చికిత్సలు అంది స్తామని ఆదివారం ప్రకటించిన నేపథ్యం లో సోమవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అక్షయ తండ్రి నరేష్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలసి ధన్య వాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ చిన్నారి అక్షయకు వైద్యసేవలు అందిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ధైర్యంగా ఉండాలని అన్నారు. తక్షణమే అక్షయను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఎంజిఎం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి అక్షయకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు. అక్షయ వైద్య సేవలపై ఎప్పటిక ప్పుడు తనకు తెలుసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ కు సూచించా రు. చిన్నారి ఆరోగ్యం మెరుగుపడే వరకు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఎంజిఎం లో వైద్య సేవలు లేకపోతే హైదరాబాద్ సిఫారసు చేస్తామని అన్నారు. అక్షయ తల్లిదండ్రులు అధైర్య పడవద్దని చిన్నారి అక్షయ త్వరగా కోలుకుంటుందని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## డాక్టర్ మామిడాల శైలజకు ఘన సన్మానం

నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో పొలిటికల్ సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా సేవలు అందిస్తున్న మామిడిలా శైలజ కు కాకతీయ విశ్వ విద్యాలయం వరంగల్ "విమెన్ ఎంపవర్మెంట్ త్రు 73 74 అమెండ్మెంట్" అనే అంశం మీద తాను చేసిన పరిశోధనకు పీహెడీ ప్రధానం చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన డాక్టర్ మామిడాల శైలజకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు.శైలజ మరెన్నో విజయాలు సాధించాలని ప్రిన్సిపాల్ కోరారు.ఈకార్యక్ర మంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఏ.శ్రీనాథ్, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఐ.శివనాగ శ్రీను, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి సుమతి, తోట రమేష్, యల్ సత్యనారాయణ, డాక్టర్ బి.విష్ణు కుమార్, డాక్టర్ జి.ప్రసూన, డాక్టర్ లకన్ సింగ్, యం.నరేందర్, డాక్టర్.బి.రమేష్, యం.సమ్మయ్య, పి.త్యాగయ్య, డాక్టర్.వి.పూర్ణ చందర్ డాక్టర్.ఆర్.కుమారస్వామి, నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా రాష్ట్ర పురస్కారం అందుకున్న అత్యవసర వైద్య నిపుణులు



**ఎండపల్లి, నేటిధాత్రి :**
ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన అనిల్ కుమార్ గత 14 సంవత్సరా లుగా,ధర్మపురి పరిధి లోని 108 లో ఈఎంటీ (అత్యవసర వైద్య నిపుణుడు) గా పని చేస్తున్న అనిల్, లక్షెట్టి పేట కు చెందిన ఖయ్యూమ్ అలి పైలట్ గా ఎందరికో వివిధ రకాలుగా అత్యవసర సేవలు అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడి,ఎన్నో రకాలు గా పోతు అనిల్,పైలట్ ఖయ్యూమ్ అలి చేసిన సేవలకు గాను, అత్యవసర నిర్వహణ పరిశోధన సంస్థ(ఈ ఎంఆర్ఐ) ద్వారా రాష్ట్ర సేవా పురస్కారం రావడం ఈ పురస్కారం ను సంచాలకులు వెంకటేశం మరియు రాష్ట్ర ప్రధాన అధికారి ఖలీద్, చేతుల మీదుగా రాష్ట్ర సేవా పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, సంస్థ నుండి రాష్ట్ర ఉత్తమ సేవా పురస్కారం రావడం పట్ల పోతు అనిల్ కుమార్,మరియు పైలట్ ఖయ్యూమ్ అలి సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీప్రగతిలో ఘనంగా ప్రజ్వలన్24 వేడుకలు



**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలోని శ్రీప్రగతి పాఠశాల యాజమాన్యం ప్రజ్వలన్24 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా రాష్ట్ర శాఖ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఒక మంచి లక్ష్యంతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, చదువుతో పాటు సంస్కారం అలవర్చుకోని, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాధాకృష్ణ మాట్లాడుతూ గతంలో పాఠశాల యాజమాన్యం లో ఉన్న కీ.శే. నాగేశ్వరరావు లేని లోటు తీర్చలేనిదని, ఈవిద్యాసంవత్సరం నుంచి విద్యను డిజిటల్ రూపంలో మార్చేందుకు కృషి చేస్తున్నామని, ప్రస్తుత సమాజంలో డిజిటల్ విద్యా చాలా అవసరమని తెలియజేశారు. ఈసందర్భంగా చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నదానం రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయులు ఆలె వెంకటనారాయణ, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, పాఠశాల డైరెక్టర్లు ముచ్చర్ల మునీందర్ రెడ్డి, బేతి భూమయ్య, అట్ల శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేటర్ కాసర్ల ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి విజయమే కాంగ్రెస్ లక్ష్యం

➢కాంగ్రెస్ ప్రభుత్వం లోనే అందరికీ సమన్యాయం.
➢బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదే రమేష్ పటేల్.



**రఘునాథపల్లి (జనగామ) నేటిధాత్రి :**
వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కావ్య విజయం లక్ష్యంగా ప్రతి కార్యకర్త నాయకులు పనిచేయా లని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ పటేల్ జెడ్పిటిసి సభ్యులు బొల్లం అజయ్ మణికంఠ,మారుజోడు రాంబాబు,మం డల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అన్నారు సోమవారం మేకలుగట్టు, వెల్లి,రఘునాథ పల్లి మండల్ గూడెం గ్రామాల్లో పర్యటి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం విచ్చేయా లని వారు కోరారు. రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందు బాటులోకి వస్తాయని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం లోని బడుగు బలహీ న వర్గాలకు సమన్యాయం జరుగుతుంద ని వారు వివరించారు. ఆగస్టు 15 రైతులకు రుణమాఫీ ఏకకాలంలో అమలు చేయడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈనెల 24న బుధవారం వరంగల్‌లో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలని వారు కోరారు రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని వారు తెలిపారు.. మాజీ ఎంపీటీసీ మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు మహమ్మద్ బోస్మియా,గాదె మహేందర్ రెడ్డియు రవి.ఎంపీటీసీ పేర్ని ఉషా రవి,సింగిల్ విండో చైర్మన్ చీమలపాటి రవీందర్ జి,కదారి రవి, రంగు రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**కొల్చారం (మెదక్), నేటిధాత్రి :**
కొల్చారం మండలం పోతం శెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్ద మ్మతల్లి ఆలయ ప్రతిష్టాపన, కల్యాణోత్స వం, బోనాల పండుగ, గత మూడు రోజుల ఉత్సవాల కార్యక్రమాల సందర్భ ంగా సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి పెద్దమ్మతల్లి మహోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశా రు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దమ్మతల్లి దయతో పోతంశెట్టిపల్లి గ్రామ ప్రజలంతా, కొల్చారం మండలం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు, పశువులు, బాగుండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం జెడ్పిటిసి మేఘమాల సంతోష్ కుమార్, ఎంపీపీ కోరబోయిన మంజుల కాశీనాథ్, మాజీ సర్పంచ్ గౌరీ శంకర్, సీనియర్ నాయకుడు చిట్యాల యాదయ్య, గ్రామ బి ఆర్ఎస్ అధ్యక్షులు రాజేష్, పులిబోయిన దుర్గేష్, వెంకటేశం, చెన్నయ్య, యాదగిరి, పోచయ్య, గ్రామ ప్రజలు బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించిన గౌడ సంఘం నాయకులు..

పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని పోతంశెట్టిపల్లి గౌడ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999